

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

కరీంనగర్

పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

మంగళవారం 16 జూలై 2024 | 14పేజీలు


## ప్రతి ఒక్కరు సామాజిక

# బాధ్యతగా మొక్కలు నాటాలి

సూర్య కరీంనగర్ ప్రతినిధి

- భవిష్యత్ తరాన్ని కాపాడుకునేందుకు తప్పనిసరి
- మొక్కలు నాటడం జీవితంలో ఒక భాగం కావాలి
- ఇంటికి ఆరు చొప్పున మొక్కలు నాటాలి
- వాటి సంరక్షణకు బాధ్యత తీసుకోవాలి
- రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్





2లో..



## నిరంతరాయ విద్యుత్

# సరఫరాకు పటిష్ట చర్యలు

సూర్య సెంటినరీ కాలనీ

2లో..

- పెరుగుతున్న డిమాండ్‌కు అనుగుణంగా విద్యుత్ పంపిణీ వ్యవస్థ బలోపేతం

- విద్యార్థులు అవకాశాలను సద్వినియోగం చేసుకొని అద్భుత ఫలితాలు సాధించాలి

- సబ్ స్టేషన్, కస్తూరిబా పాఠశాలను ప్రారంభించిన మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

## నన్ను మార్చేదెప్పుడు..

# నా గోడు వినేదెవ్వరు.

- మారని(మాదిగ) కుంట దుస్థితి
- రోగాల వ్యాప్తికి నిలయం.. ప్రజలకు ప్రాణ సంకటం
- పట్టణ నడిబొడ్డున మురికి కూపంగా మాదిగ కుంట
- పారిశుద్ధ్య నివారణ చర్యలు చేపట్టాలని ప్రజల వినతి



సూర్య రాయికల్

2లో..

## కరీంనగర్‌లో వైభవంగా

# జగన్నాథ రథయాత్ర

సూర్య కరీంనగర్ ప్రతినిధి



## పంటల రుణమాఫీకి తెలంగాణ ప్రభుత్వం

# మార్గదర్శకాలు విడుదల

సూర్య కరీంనగర్ ప్రతినిధి

పంటల రుణమాఫీకి తెలంగాణ ప్రభుత్వం మార్గదర్శకాలు విడుదల చేసింది. కుటుంబానికి రూ.2లక్షల వరకు రుణమాఫీ వర్తిస్తుందని వ్యవసాయశాఖ స్పష్టం చేసింది. 2018డిసెంబర్ 12 నుంచి 2023 డిసెంబర్ 13 వరకు తీసుకున్న పంట రుణాల బకాయిలకు మాత్రమే ఈ రుణమాఫీ (మిగతా 2లో)




సూర్య దినపత్రికకు వార్షికోత్సవ శుభాకాంక్షలు



# చూడచక్కనిగా అల్ఫోర్స్లో తెలంగాణ బోనంకు హార్థిక స్వాగతం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

తెలంగాణ రాష్ట్రం బోనాలకు ప్రతీక అని ఈ పండుగకు చాలా విశిష్టత ఉన్నదని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి. నరేందర్ రెడ్డి అన్నారు .స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో ఆషాడమాసం సందర్భంగా అత్యంత భక్తి శ్రద్దలతో వేడుకగా నిర్వహించినటువంటి అల్ఫోర్స్ బోనాలు ఉత్సవ్ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరై జోతి ప్రజ్వలన చేసి శ్రీ నవదుర్గా చిత్రపటానికి పూల మాల వేసి ఉత్సవాలను రెట్టింపు ఉత్సాహంతో ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన రాష్ట్రంలో బోనానికి ప్రత్యేకమైన స్థానం ఉన్నదని , అన్ని మతాల వారు అన్ని కులాల వారు బోనాలను అట్టహాసంగా నిర్వహిస్తు తెలంగాణ రాష్ట్రానికే ప్రతికా ఉన్నదని తెలుపుతూ మత సామరస్యాన్ని కాపడడంలో సైతం చాలా కీకలంగా



వ్యవహరిస్తుందని వారు చెప్పారు.బోనాల ఉత్సవాలు కేవలం పల్లెల్లోనే కాకుండా విదేశాల్లో సైతం విదేశాల్లో సైతం ఉత్సాహంతో వేడుకగా నిర్వహిస్తూ సకల శక్తులను ప్రసాదించే గొప్ప ప్రక్రియా అని గుర్తు చేశారు.ఆషాఢ మాసం రాగానే బోనాలను ప్రత్యేకంగా ఉత్సవంలా నిర్వహిస్తారని రాష్ట్ర రాజధాని అయిన హైద్రాబాద్ లో ఉజ్జయని మహంకాళి మాతకు బోనం సమర్పించి బోనాల ఉత్సవాలను అంగరంగ వైభవంగా సపరివార సమేతంగా అందరు పాల్గొని వనదేవతల యొక్క ఆశీస్సులను పొందుతారని చెప్పారు. పెద్ద ఎత్తున కుటుంబ సమేతంగా రెట్టింపు ఉత్సాహంతో ఆకాశమే హద్దుగా నిర్వహించడం జరుగుతున్నదని ప్రత్యేకంగా ఈ ఉత్సవాలను ప్రకృతి సరిగ్గా ఉండాలని, వర్షాలు సకాలంలో కురువాలని మరియు ప్రజలందరు ఆయురార్యోగాలతో ఉండాలని నిర్వహిస్తారని తెలిపారు.వేడుకలలో భాగంగా విద్యార్థులు ప్రదర్శించినటువంటి "అంభా భవాని అంభే భవాని" "తెలంగాణం సమర్పించింది ఒక బంగారు బోనం" జాతరో జాతర బాల్కంపేట ఎల్లమ జాతర నృత్యాలు చాలా ఆకర్షించింపజేశాయి. సుమారు 120 మంది విద్యార్థులు సాంప్రదాయ దుస్తుల్లో విచ్చేసి బోనాలను ఎత్తుకొని పండుగ వాతావరణాన్ని సృష్టించారు. ప్రత్యేకంగా 50 మంది పోతురాజుల వేశధారణలో విచ్చేసిన చిన్నారులు చేసిన విన్యాసాలు చాలా అబ్బురపరచాయి.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## శాతవాహన యూనివర్సిటీలో ఉన్న సమస్యలు పరిష్కరించాలి

### - ఏబీవీపీ స్టేట్ వర్కింగ్ కమిటీ మెంబర్ అంజన్న జెల్లపెల్లి

### మంత్రి పొన్నం ప్రభాకర్ కి వినతి పత్రం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



శాతవాహన యూనివర్సిటీలో ఉన్న సమస్యలు పరిష్కరించాలని ఏబీవీపీ స్టేట్ వర్కింగ్ కమిటీ మెంబర్ అంజన్న జెల్లపెల్లి,తదితరులు మంత్రి పొన్నం ప్రభాకర్ కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏబీవీపీ స్టేట్ వర్కింగ్ కమిటీ మెంబర్ అంజన్న జెల్లపెల్లి మాట్లాడుతూ శాతవాహన విశ్వవిద్యాలయ మాజీ ఉపకులపతి ప్రొఫెసర్ మల్లేష్ సంకశాల మూడు సంవత్సరాల పదవీ కాలంలో చేసిన నిధుల దుర్వినియోగము - అవినీతి - అక్రమ నియామకాలు - అక్రమ ప్రమోషన్లపై - విజిలెన్స్ ఎంక్వైరీ, చట్టపరమైన చర్యలు తీసుకోవాలి అన్నారు.శాతవాహన విశ్వవిద్యాలయం 2008 సంవత్సరంలో పేద విద్యార్థుల ఉన్నతికి, ఉత్తర తెలంగాణ ప్రాంత అభివృద్ధి కోసం ఏర్పాటు చేయబడింది. 2014 తర్వాత గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఒకే ఒక రెగ్యులర్ ఉపకులపతిని 2021 లో ప్రొఫెసర్ సంకషాల మల్లేష్ ని నియమించింది. తన పదవీకాలంలో గత ప్రభుత్వ పెద్దల బోయినపల్లి వినోద్ కుమార్, బాల్క సుమన్ సిఫారసుతో, అండదండలతో అనేక నిధుల దుర్వినియోగం, అవినీతి, అక్రమ నియామకాలు, అక్రమ ప్రమోషన్లు ఇలా అనేక అక్రమాలు చేశారు అన్నారు.గత ప్రభుత్వ పెద్దల సిఫారసుతో ప్రభుత్వ జీవోలను తుంగలో తొక్కి నాన్ టీచింగ్ సిబ్బందిని తనకు నచ్చిన వారిని ఇష్టారీతిలో పదుల సంఖ్యలో నియామకం చేసుకున్నారు అన్నారు. నూతన హాస్టల్ భవన నిర్మించాలనీ.. పిహెచ్డి విద్యార్థులకు హాస్టల్లో వసతి కల్పించాలి యూనివర్సిటీలో జిమ్మును ఏర్పాటు చేయాలని రవాణా,బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ దృష్టికి తీసుకెళ్లడం జరిగింది అన్నారు.

## గ్రామీణ ఉపాధి హామీ పాత బకాయిలు అందించాలి

### - తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వడ్ల రాజు

**సూర్య కరీంనగర్ టౌన్**



గ్రామీణ ఉపాధి హామీ పాత బకాయిలు అందించాలని సోమవారం జిల్లా అదనపు కలెక్టర్ కి తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది.జిల్లా వ్యాప్తంగా ఉపాధి హామీ పనిచేస్తున్న కూలీలకు బకాయిలు అందడం లేదు ఉపాధి హామీ పర్యటనలో భాగంగా ప్రతి గ్రామ గ్రామాన పని ప్రదేశాన్ని సందర్శించడం జరిగినప్పుడు వారి సమస్యలు తెలుసుకోవడం జరిగింది. ఎక్కడ ఏ గ్రామంకి వెళ్లిన కూలీ డబ్బులు పడడం లేదని కూలీలు ఆవేదన వ్యక్తం చేశారు.కావున పాత బకాయిలు వచ్చే విధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని అన్నారు.కూలీలు నిత్యవసర సరుకులు కూడా కొనుక్కునేందుకు డబ్బులు లేకపోవడంతో కూలీలు పస్తులు ఉండవలసిన పరిస్థితి ఉన్నది.కావున తక్షణమే జిల్లా వ్యాప్తంగా పాత బకాయిలు విడుదల చేయాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను అధికారులను కోరుతున్నాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు కవ్వంపల్లి అజయ్ ఉపాధ్యక్షులు రాయకండి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ స్టేడియంలో జరుగున్న అక్రమాలపై విచారణ చేయండి

**సూర్య కరీంనగర్ టౌన్**



అంబేద్కర్ స్టేడియంలో, జిల్లా యువజన, క్రీడా శాఖలో జరుగుతున్న అక్రమాలు, అక్కడ పనిచేస్తున్న ఒప్పంద ఉద్యోగులు అక్రమాలపై చర్యలు తీసుకోవాలని, స్టేడియంలో కోచింగ్ సెంటర్ విద్యార్థులు ఎలాంటి రుసుము చెల్లించకుండా అంబేద్కర్ స్టేడియంలో కోచింగ్ నిర్వాహకులు కోచింగ్ ఇస్తున్నారు. దీనిపై సమగ్ర విచారణ చేయగలరు. వీటన్నింటికి అండగా ఉంటున్న డీవైఎస్వో శ్రీకాంత్ రెడ్డిని తొలగించగలరని డిమాండ్ చేస్తూ అడిషనల్ కలెక్టర్ కి ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ కరీంనగర్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ప్రజావాణిలో అంబేద్కర్ స్టేడియంలో జరుగుతున్న అక్రమాలపై ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి బండారు శేఖర్ మాట్లాడుతూ అంబేద్కర్ స్టేడియంలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా కోచింగ్ సెంటర్ నిర్వాహకులు నిరుద్యోగుల నుండి వేలాది రూపాయలు ఫీజులు తీసుకుని స్టేడియానికి రూపాయి చెల్లించకుండా అంబేద్కర్ స్టేడియంలో గేమ్స్, ఇతర వ్యాయామ కార్యక్రమాలు చేపిస్తున్నారు. ఇది పూర్తిగా డీవైఎస్ వో కనుసన్నల్లోనే నడుస్తున్నదని ఆరోపించారు. కోచింగ్ సెంటర్ల యజమానులు, డీవైఎస్ వో శ్రీకాంత్ రెడ్డి మధ్య ఒప్పందం ద్వారానే నడుస్తుందని అనుమానాలు వస్తున్నాయి అన్నారు. దీనిపై సమగ్ర విచారణ చేయాలని డిమాండ్ చేశారు.ఫిర్యాదు ఇచ్చిన వారిలో జిల్లా ప్రధాన కార్యదర్శి కే బద్రీనేత, విద్యార్థి సంఘం జిల్లా కన్వీనర్ సూర్య కిరణ్ పాల్గొన్నారు.

### అమ్మ మాట - అంగన్వాడి బాట

## అవగాహన ర్యాలీ

**సూర్య కరీంనగర్ టౌన్**



అంగన్వాడి కేంద్రాల టీచర్లు, విద్యార్థులతో కలిసి అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమం లో భాగంగా డివిజన్లో అవగాహన ర్యాలీని స్థానిక కార్పొరేటర్ కంసాల శ్రీనివాస్ హాజరై ప్రారంభించి తల్లిదండ్రులలో అవగాహన కల్పిస్తూ డివిజన్లోని పలు ప్రాంతాలలో ఈ ర్యాలీ కొనసాగినది .ఈ సందర్భంగా కంసాల శ్రీనివాస్ మాట్లాడుతూ చిన్న పిల్లలను లక్షల రూపాయలు కట్టి ప్లే స్కూల్ లలో చేర్పిస్తున్న తల్లిదండ్రులందరూ కూడా ఒక్కసారి ఆలోచించుకోవాలని కోరారు.అప్పులు చేసి మరి ఫీజులు కట్టి పిల్లల పసి మనసు పై ఇప్పటినుండే మానసిక ఒత్తిడిని కల్పిస్తున్నారని తెలిపారు. అంగన్వాడి స్కూళ్లలో పిల్లలను ఆటలాడిస్తూ వారికి బొమ్మల ద్వారా వారికి ఇష్టమైన పద్ధతిలోనే వారి జ్ఞానాన్ని పెంచే విధంగా అంగన్వాడి స్కూలు పనిచేస్తున్నాయని కార్పొరేట్ ప్లే స్కూల్ లతో పోటీ పడుతున్నాయని తెలిపారు. పిల్లల మీద మానసిక ఒత్తిడి తగ్గేందుకుగాను అంగన్వాడి కేంద్రాలలోనే చేర్పించాలని తల్లిదండ్రులను కోరడం జరిగినది. ఈ కార్యక్రమంలో %×జణూ(ఖ)జణూూ% జి ఉమా రాణి , కిసాన్ నగర్ సెక్టార్ సూపర్వైజర్ ఎన్ రాజేశ్వరి మాట్లాడుతూ పిల్లలను డ్రాప్ అవుట్ కాకుండా తల్లిదండ్రులు టీచర్లు బాధ్యత తీసుకోవాలని కోరినారు అంగన్వాడి స్కూల్ టీచర్లు టి పద్మజ జి సుజాత వి సంధ్యారాణి జి అరుణాదేవి ఆయాలు%ూచీవీ% మానస ఆశా వర్కర్లు జానకి కవిత ఆర్పి రజిత పిల్లలు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## నేత్రదాతకు నివాళి

**సూర్య జమ్మికుంట**



నేత్రదాత చిదురాల వెంకటయ్య సంస్మరణ సభను జమ్మికుంట పట్టణంలో సదాశయ ఫౌండేషన్ కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు యం.నరహరి ఆధ్వర్యంలో నిర్వహించారు .నేత్రదాతకు నివాళులు అర్పించి మౌనం పాటించారు.ఈ కార్యక్రమంలో వచ్చిన బంధు మిత్రులకు నేత్ర,అవయవ, శరీర దానాలపై అవగాహన కల్పించారు. ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించిన కుమారులు కోడండ్లు కీ.శే.సదాశివుడు- స్వరూపరాణి, కృష్ణ మూర్తి-రాధిక..భాస్కర్ - జ్యోతి , కూతుర్లు అల్లుండ్లు భాగ్యలక్ష్మి -కీ.శే. రాజన్న ,రమాదేవి- సుధాకర్ కు జ్ఞాపికను అందజేసి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వక్తలు గర్రెపల్లి వెంకటేశ్వర్లు , శ్రీనివాస్ పాల్గొని, సమాజహితం కోరి నేత్రదానం చేసిన చిదురాల కుటుంబానికి అభినందనలు తెలిపారు.వారిని స్ఫూర్తిగా తీసుకొని మరణానంతరం నేత్ర,అవయవ,శరీర దానాలను చేసి మానవ జన్మను చరితార్థం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## సుడా చేర్మెన్ ను మర్యాదపూర్వకంగా కలిసిన కాంగ్రెస్ నాయకులు

**సూర్య కరీంనగర్ టౌన్**



కరీంనగర్ నియోజకవర్గ నాయకులు, నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అత్యున్నత సుడా చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు గాలి అనిల్ కుమార్ సుడా కార్యాలయంలో చైర్మన్ నరేందర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గాలి అనిల్ కుమార్ మాట్లాడుతూ నిత్యం ప్రజల్లో నిలిచే నాయకుడు నరేందర్ రెడ్డిని, కరీంనగర్ ప్రజలకు ఎల్లవేళలా అండగా ఉంటూ కార్యకర్తలకు పెద్ద దిక్కుగా ఉంటూ ఎంతోమంది అభిమానాన్ని సొంతం చేసుకున్న ఘనత నరేందర్ రెడ్డిని అలాంటి మహా నాయకునికి సుడా చైర్మన్ గా అవకాశం ఇచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి హృదయపూర్వక ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో గాలి అనిల్ కుమార్ తో పాటు బెజ్జకి చంద్రకాంత్, శ్రీనివాస్, కొల్లాపూర్ కొండయ్య, గాలి అంజయ్య గాలి రామచంద్రం ,మాట్ల రాజు, తప్పట్ల రాజు ,తప్పట్ల వినోద్ తదితరులు పాల్గొన్నారు.



## అమ్మ మాట- బడి బాట కార్యక్రమం

**సూర్య కరీంనగర్ టౌన్**

అమ్మ మాట-అంగన్వాడి బాట ఐసిడిఎస్ కరీంనగర్ అర్బన్, సవరన్ వీధి సెక్టార్లో బుట్టిరాజారాం కాలనీ సెక్టార్ పరిదిలో అమ్మ మాట- బడి బాట కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమనికి కార్పొరేటర్ గంటా కళ్యాణి శ్రీనివాస్ హాజరై 30 నేలల నుండి 60 నేలల పిల్లల వరకు అంగన్ వాడీ సెంటర్ కి పంపాలని చెప్పటం జరిగినది .ఈ కార్యక్రమం ద్వారా తల్లులతో కలిసి అంగన్వాడీ బడిబాట ర్యాలి నిర్వహించడం జరిగినది.ఈ కార్యక్రమనికి సిపిడిఓ ఉమారాణి ,సూపర్వైజర్ రాజమణి, ఏఎన్ఎం చిత్ర , అంగన్వాడీ టీచర్ లు శ్రీలత, సుస్మిత, మంగ, సంధ్య, నిర్మల, ఆశా వర్కర్ రామ, సహాయకురాలు భారతి, తల్లులు,పిల్లలు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగినది.

## స్కేటింగ్ క్రీడాకారుడు తాటి విశ్రుత్ ని అభినందించిన కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్

**సూర్య కరీంనగర్**



ఈ నెల 12, 13 తేదీలలో హైదరాబాద్ హకీంపేట్ ఎయిర్ ఫోర్స్ కేంద్రీయ విద్యాలయంలో జరిగిన రీజనల్ స్కేటింగ్ పోటీల్లో కరీంనగర్ కేంద్రీయ విద్యాలయంలో 10వ తరగతి చదువుతున్న తాటి విశ్రుత్ 3 వివిధ అంశాలలో గల స్కేటింగ్ పోటీల్లో పాల్గొని 1 బంగారు, 2 రజిత పతకాలు సాధించి ఆగస్టు నెలలో జరగబోయే జాతీయ స్థాయి కేంద్రీయ విద్యాలయ ఆటల పోటీలకు అర్హత సాధించిన సందర్భంగా కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అభినందించి శాలువాతో సత్కారం చేశారు. విశ్రుత్ గెలుపొందిన సందర్భంగా కరీంనగర్ శాసనసభ్యులు గంగుల కమలాకర్ ఫోన్ ద్వారా ఆశీస్సులు అందించారు. ఇట్టి కార్యక్రమంలో కేంద్రీయ విద్యాలయ వైస్ ప్రిన్సిపల్ వామనరావు, %ూ.జు.౧% ప్రియాంక, వివేక్ మృణాల్ తదితరులు పాల్గొన్నారు .


సూర్య
www.suryaa.com
పెద్దపల్లి
మంగళవారం 16 జూలై 2024 5

# పట్టణ నడిబొడ్డున భయానక వాతావరణం

**-అభివృద్ధిని స్వాగతిస్తాం కానీ, ఇష్టం వచ్చినట్టుగా వ్యవహరిస్తే ఊరుకునేది లేదు -బీఆర్ఎస్ నాయకులు కౌశిక హరి**

**సూర్య-గోదావరిఖని:**

సింగరేణి అధికారులు, పోలీసులు పట్టణ నడిబొడ్డున భయానక వాతావరణాన్ని సృష్టిస్తున్నారని, సింగరేణి క్వార్టర్ ల కూల్చివేత పేరుతో కార్మికులను వారి కుటుంబాలను భయభ్రాంతులకు గురిచేయాలని చూస్తే చూస్తూ ఊరుకునేది లేదని బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కౌశిక హరి హెచ్చరించారు. ఈ మేరకు సోమవారం స్థానిక ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఊరు అభివృద్ధి జరుగుతుంది అంటే ప్రతి ఒక్కరూ స్వాగతించాల్సిందేనని, కానీ విధ్వంసం చేస్తాం.. మాకు నచ్చింది చేస్తాం... అంటే మాత్రం ప్రజలు తిరగబడతారని అన్నారు. అభివృద్ధి మంత్రం జపిస్తున్న సదరు ప్రజా ప్రతినిధి కి సంబంధించిన అనుచరులు ఇప్పటివరకు ఏం అభివృద్ధి పనులు చేపట్టారో చెప్పాలని, రోడ్ల విస్తరణ పేరుతో షాపింగ్ మాల్స్, ఇతరత్రా కొత్త షాపులను నిర్మిస్తామని చెబుతున్న సదరు నాయకులు వాటికి ఏమైనా ముందస్తు ప్రణాళికలు ఉంటే వాటిని ప్రజల ముందు ఉంచాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే పట్టణంలో ప్రభుత్వ పథకాలతో నిర్మించినటువంటి షాపింగ్ కాంప్లెక్స్, కూరగాయల మార్కెట్ నిరుపయోగంగా ఉందని, ముందు ఆ ప్రాంతాల్లో వ్యాపారాలు చేసుకునే విధంగా సదుపాయాలు కల్పించాలని



సూచించారు. కొత్తగా ఏదైతే నిర్మిస్తామని చెబుతున్నారు ఆ షాపింగ్ మాల్స్, భవన సముదాయాలు, ఇతరత్రా వాటి ద్వారా ప్రజలకు ఏ మేరకు ఉపయోగం జరుగుతుందో చెప్పాలని అన్నారు. సింగరేణి కార్మికులు వారి కుటుంబాలు నివసిస్తున్న క్వార్టర్ లకు విద్యుత్ సరఫరా, మంచినీరు నిలిపివేయడం వంటి చర్యలను సింగరేణి యాజమాన్యం చేపట్టడం పట్ల ఆయన తీవ్ర అగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికే నగరంలో డెంగ్యూ, టైఫాయిడ్ ఇతరత్రా విష జ్వరాలతో ప్రజలు బాధపడుతుంటే, సింగరేణి అధికారులు అనాలోచితంగా తీసుకునే నిర్ణయాలు, ఎవరో చెప్పారు.. ఎవరికోసమో ఏదో చేయాలి అనే తాపత్రయంలో ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడితే చూస్తూ ఊరుకునేది లేదని మరో మారు హెచ్చరించారు. గోదావరిఖని పట్టణంలో షాపింగ్ మాల్స్ ఏర్పాటు చేయడం ద్వారా ఊరికి మంచే జరుగుతుందనే ఆశ ఉన్నప్పటికీ, స్థానిక వ్యాపారస్తుల బతుకులు మాత్రం రోడ్డున పడతాయని, ఎవరు ఎక్కడ పోతే మాకేంటి మాకు మాల్స్ రావాలి, అందులో వాటాలు రావాలి అనే ఆలోచన ఉంటే ప్రజలే వారికి భవిష్యత్తులో తగిన గుణపాఠం చెబుతారని అన్నారు. సింగరేణి క్వార్టర్స్ బాధితుల పక్షాన నాయకుడు తోట వేణు మాట్లాడుతూ ఇక్కడికి క్వార్టర్ లను కేవలం స్థానిక శాసనసభ్యులు చెప్పారనే ఒకే ఒక్క కారణంతో సింగరేణి అధికారులు వాటిని కూల్చివేస్తున్నారనే విషయాన్ని స్వయంగా ఇక్కడి ఏరియా జనరల్ మేనేజర్ ఒక లేఖలో పేర్కొనడం చూస్తుంటే, వాస్తవ విషయాలను ప్రజలు అర్థం చేసుకోవాలని కోరారు. కేవలం రెండు లక్షల వరకు మాత్రమే జనాభా ఉన్న రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో పెద్ద పెద్ద షాపింగ్ మాల్స్ ఏర్పాటు చేయడం ద్వారా ఆ యజమానులకు కూడా భారీగా నష్టాలు వచ్చే అవకాశం ఉందని హెచ్చరించారు. సింగరేణి క్వార్టర్ల కూల్చివేత అనేది పూర్తిగా చట్టబద్ధంగా, ప్రభుత్వాధికారుల కనుసనల్లో జరగడంలేదని, ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు వచ్చి కూల్చివేతలు చేపట్టడాన్ని తాము తీవ్రంగా గర్హిస్తున్నట్లు చెప్పారు. ఇంకా ఈ మీడియా సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు తోడేటి శంకర్ గౌడ్, బాధితులు ఇనుముల దామోదర్, శంకర్, భాస్కర్, నవీన్, కృష్ణ తేజ, సాగర్, జడ్సన్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ రైతుల దారి కోసం మందు డబ్బాతో వాటర్ ట్యాంక్ ఎక్కిన రైతు.

**- ఎమ్మెల్యే హామీతో వాటర్ ట్యాంక్ దిగిన రైతు. - ఊపిరి పీల్చుకున్న గ్రామస్తులు**

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

వ్యవసాయ పనులకు వెళ్లే రైతుల దారి కోసం రైతు పురుగుల మందు డబ్బాతో వాటర్ ట్యాంక్ ఎక్కిన సంఘటన మండలంలోని గంగారం గ్రామములో చోటు చేసుకుంది. సంఘటన స్థలానికి పోలీసులు, రెవెన్యూ అధికారులు, ఆ గ్రామానికి చెందిన రైతులు, మాజి జేడ్పిటిసి వంగల తిరుపతిరెడ్డి తో పాటు గ్రామస్తులు వాటర్ ట్యాంకు వద్దకు కదిలి వచ్చారు. సుమారు మూడు గంటల వరకు పురుగుమందు డబ్బాతో రాజేందర్ వాటర్ ట్యాంక్ పైనే ఉండడంతో గ్రామస్తులు రాజేందర్ కుటుంబ సభ్యులు భయాందోళనకు గురయ్యారు. ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు రాజేందర్ తో ఫోన్లో మాట్లాడి మాట ఇవ్వడంతో పాటు తహసిల్దార్ జాహేద్ పాషా సంబంధిత ఇరిగేషన్ అధికారులను కాల్వ పై భూమి కబ్జా అయిన స్థలము వద్దకు తీసుకు వస్తానని మాట ఇవ్వడంతో అంబాల రాజేందర్ వాటర్ ట్యాంక్ దిగాడు. దీంతో రాజేందర్ కుటుంబ సభ్యులు రైతులు



ఊపిరి పీల్చుకున్నారు. ఈ సందర్భంగా రైతు అంబాల రాజేందర్ మాట్లాడుతూ మా గ్రామంలో 1982 సంవత్సరంలో హుస్సేన్ మియా వాగులో కట్టిన చెక్ డ్యాం కాలువను తీయడం జరిగిందని,ఆ కాలువ పక్కనున్న దారి నుంచి రైతులు తమ పొలాలకు వెళ్లేవారన్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఆ కాలువ ద్వారా మాభూమితో పాటు ఎందరో రైతుల భూములు కాల్వ కింద పోయాయన్నారు గత మూడు సంవత్సరాలనుంచి మా గ్రామానికి చెందిన యాట ఓదేలు తన వ్యవసాయ భూమి పక్కనున్న దారి నాదేనంటూ దున్ని రైతులను ఆ బాట నుండి వెళ్లకుండా చేస్తున్నాడని. దీంతో గత మూడు సంవత్సరాలుగా సంబంధిత అధికారుల చుట్టూ తిరుగుతున్నామని స్పందన కరువైందన్నారు. దీంతో రైతులందరూ కునారం గ్రామము నుంచి తన పొలాల వద్దకు తిరిగివస్తు ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. గతంలో ఈ సమస్య పోలీస్ స్టేషన్ వరకు పోయిందని, ఆ రైతులు నడిచే దారి భూమిని ఇకనుంచి దున్ననని పెద్దమనుషుల సమక్షంలో కాగితాలు రాసుకున్న యాట బోదెలు మళ్లీ ఈ సంవత్సరం భూమిని దున్నడముతో రైతులందరం దారి లేక ఇబ్బంది పడుతున్నామన్నారు. గత 40 సంవత్సరాలుగా దారి ద్వారా రైతులందరూ వ్యవసాయ పనులకు వెళ్లేదని, దారిని దున్నడంతో రైతులం అందరం ఇబ్బంది పడుతున్నామని పురుగు మందు డబ్బాతో అందుకే వాటర్ ట్యాంక్ ఎక్కడం జరిగిందని రైతు రాజేందర్ వివరించారు తెలిపాడు. ఎమ్మెల్యే, ఎమ్మార్వో హామీతో వాటర్ ట్యాంక్ దిగి రావడం జరిగిందన్నారు.

# మహిళలకు కుట్టు మిషన్లను పంపిణీ...

**- పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణ రావు**

**సూర్య-పెద్దపల్లి రూరల్**

పెద్దపల్లి మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో సోమవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వారి నేషనల్ అకాడమీ అఫ్ కన్స్ట్రక్షన్ మరియు తెలంగాణ భవన మరియు ఇతర నిర్మాణ కార్మిక సంక్షేమ మండలి వారి ఆధ్వర్యంలో 90 రోజుల పాటు ఉచిత కుట్టు శిక్షణ నేర్చుకున్న మహిళలకు కుట్టు మిషన్లను నేషనల్ అకాడమీ అఫ్ కన్స్ట్రక్షన్ వారితో కలిసి పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీనివాస్, తెలంగాణ భవన ఇతర నిర్మాణ కార్మిక సంక్షేమ మండలి అసిస్టెంట్ డైరెక్టర్ రమేష్ , వారి బృందం, కాంగ్రెస్ పార్టీ నాయకులు నూగుల మల్లయ్య జగదీష్, కార్యకర్తలు మరియు మహిళలు తదితరులు పాల్గొన్నారు.



## హిందూవాహిని మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలిగా అంజనీసుధా

**సూర్య-పెద్దపల్లి టౌన్**



హిందూవాహిని సంఘటన్ మహిళా విభాగం పెద్దపల్లి జిల్లా అధ్యక్షురాలుగా గోదావరిఖని ఎన్టిపీసికి చెందిన కటకం అంజనీసుధా నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర అధ్యక్షురాళు మద్దూరు భార్గవిరెడ్డి సోమవారం నియామక ఉత్తర్వులు అందించారు. ఈ సందర్భంగా అంజనీసుధా మాట్లాడుతూ, పెద్దపల్లి జిల్లాకు మొట్టమొదటి మహిళా అధ్యక్షురాళిగా అవకాశం రావడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. హిందూ అమ్మాయిలు, మహిళలపై జరుగుతున్న లవ్ జిహాద్ నేరాల పట్ల అవగాహన పెంచే కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. ప్రేమపేరుతో హిందూ అమ్మాయిలను మోసం చేసి మతమార్పిడి చేస్తున్న మతోన్మాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని తల్లిదండ్రులకు ఆమె సూచించారు. తన నియామకానికి సహకరించిన రాష్ట్ర అధ్యక్షురాలు భార్గవిరెడ్డి, హిందువాహిని జిల్లా సహ సంయోజక్ వియ్యంకార్ సాయికుమార్, తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు.

## మంత్రి శ్రీధర్ బాబు పరామర్శ

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్‌పూర్ మండలంలోని జూలపల్లి గ్రామంలోని ఆదర్శ నగర్ కు చెందిన పెద్దపల్లి జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు జెమిని గౌడ్ తండ్రి వడ్లకొండ కొమురయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించగా సదరు బాధిత కుటుంబ సభ్యులను రాష్ట్ర ఐ. టీ., పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సోమవారం పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ సందర్భంగా మృతుడు కొమురయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. బాధిత కుటుంబ సభ్యులకి మనో ధైర్యంతో ఉండాలని భరోసా కల్పించారు. ఆయనతో పెద్దపల్లి ఎంపీ వంశీ కృష్ణ స్థానిక కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

## ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పాల్గొని ప్రజల అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజావాణి అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి సమస్యలను త్వరగా పరిష్కరించాలని, పెండింగ్ లో ఉంచరాదని సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లా అధికారులు, వివిధ శాఖల సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## యూరియా ఎరువుల కొరత సృష్టిస్తే కఠిన చర్యలు

**-మండల వ్యవసాయ అధికారి బండి**

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్ పూర్,రామగిరి మండలం లో యూరియా, ఎరువుల కొరత సృష్టిస్తే కఠిన చర్యలు తప్పవని మండల వ్యవసాయ అధికారి బండి ప్రమోద్ కువ ార్ అన్నారు. సోమవారం రామ గిరి, కమాన్ పూర్ మండల ాలలోని పలు ఎరువుల దుకాణాలను తనిఖీ చేశారు. బేగంపేట ఆగ్రోస్ లో, కల్వచెర్ల డీసీఎంఎస్ లో , రత్నాపూర్ బాలాజీ ఎరువుల షాప్ లో , కలవచర్ల గోమాత షాప్ లో, అన్ని ప్రైవేటు కేంద్రాలలో, ప్రాథమిక సహకార సంఘం కమాన్ పూర్ లో రైతులకు సరిపడా యూరియా నిల్వలు ఉన్నాయని అన్నారు. వ్యాపారులు ఎరువులు - యూరియా కృత్రిమ కొరత సృష్టిస్తే తమకు సమాచారం అందించాలని ఆయన కోరారు. రికార్డులలో ఉన్న స్టాక్, గోదాములో ఉన్న సరుకులు సక్రమంగా ఉన్నాయా? లేదా? అని పరిశీలించారు. అధిక ధరలకు ఎరువులు, పురుగు మందులు అమ్మినట్టు తెలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎట్టి పరిస్థితుల్లో అనుమతిలేని ఎరువులు, మందులు అమ్మకూడదన్నారు. ప్రభుత్వం నిర్ణయించిన ధరలకు అమ్మలన్నారు. అధిక ధరలకు అమ్మకూడదన్నారు. అనుమతిలేని ఎరువులు అమ్మినా, అధిక ధరలకు అంటగట్టిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

# విజిలెన్స్ ఎంక్వయిరీ నుండి తప్పించుకోవడానికే కేంద్ర మంత్రిని కలిసిన మేయర్ సునీల్ రావు

## -కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్లు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**




కరీంనగర్ నగర మేయర్ వై సునీల్ రావు నిన్న కేంద్రమంత్రి బండి సంజయ్ గారిని కలవడం కలవడం వెనక పెద్ద పథకమే వేశారని కాంగ్రెస్ కార్పొరేటర్లు విమర్శించారు.సోమవారం పలువురు కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్లు మాజీ కార్పొరేటర్లు నగరంలోని డిసిసి కార్యాలయంలో పత్రిక విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి ఈ సందర్భంగా మాట్లాడుతూ తన వ్యక్తిగత ప్రతిష్టను పెంచుకోవడానికి, తనపై వచ్చిన అవినీతి ఆరోపణలపై జరుగుతున్న విజిలెన్స్ విచారణ నుండి తప్పించుకోవడానికి పాలకవర్గ సభ్యులతో కలిసి మేయర్ సునీల్ రావు నిన్న కేంద్ర మంత్రి బండి సంజయ్ గారిని కలవడం జరిగింది.గడచిన నాలుగు సంవత్సరాలలో మేయర్ సునీల్ రావు బండి సంజయ్ ని ఎన్నోసార్లు తిట్టినారు, మున్సిపల్ అభివృద్ధి కోసం ఒక రూపాయి కేంద్ర నిధులు తీసుకురాలేదని బండి సంజయ్ పై విమర్శలు చేసినారు.పాలకవర్గ సభ్యులతో మేయర్ సునీల్ రావు కేంద్ర మంత్రి బండి సంజయ్ ని కలవడంతో బిఆర్ఎస్ బిజెపి అనైతిక పొత్తు బహిర్గతమైంది.టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారం కోల్పోయిన తర్వాత ఎంపీ బండి సంజయ్ కేంద్రమంత్రి కాగానే సునీల్ రావుకు అభివృద్ధి గుర్తుకు వచ్చిందా అని ప్రశ్నిస్తున్నాం.వినోద్ కుమార్ కు మీరు ద్రోహం చేశారని 25 మంది కార్పొరేటర్లు చేసిన ఫిర్యాదుతో పార్టీ నుండి సస్పెండ్ చేసినది వాస్తవమేనా అని అన్నారు. కరీంనగర్ మాజీ పార్లమెంట్ సభ్యునిగా ఈ ప్రాంతం పై అవగాహన ఉన్న వ్యక్తిగా ఈ జిల్లా మంత్రిగా మంత్రి పొన్నం ప్రభాకర్ కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ పై రివ్యూ సమావేశం ఏర్పాటు చేస్తే తప్పు ఎలా అవుతుంది.స్వలాభం లేనిదే మేయర్ సునీల్ రావు ఎలాంటి పనులు చేయరని, కేవలం తన వ్యక్తిగత ప్రతిష్ట పెంచుకోవడానికే కేంద్రమంత్రి బండి సంజయ్ ని కలవడం జరిగిందనేది వాస్తవం అని అన్నారు.ఈ సమావేశంలో కార్పొరేటర్లు కాశెట్టి శ్రీనివాస్, చాడగొండ బుచ్చిరెడ్డి, పిట్టల శ్రీనివాస్ మాజీ కార్పొరేటర్ సరిల్ల ప్రసాద్, మెండి మార్షల్, ఆకుల ప్రకాష్, వైద్యుల అంజన్ కుమార్, పడిశెట్టి భూమయ్య తదితరులు పాల్గొన్నారు.

## స్మార్ట్ సిటి నిధుల్లో అక్రమాలను కప్పిపుచ్చుకునేందుకే కేంద్ర మంత్రితో మేయర్ ములాఖాత్

### - ఆరేపల్లి మోహన్, మాజీ శాసనసభ్యులు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



స్మార్ట్ సిటి నిధుల్లో అక్రమాలను కప్పిపుచ్చుకునేందుకే కేంద్ర మంత్రితో మేయర్ ములాఖాత్ అయ్యాడని..స్మార్ట్ సిటి నిధుల్లో అవినీతి, అక్రమాలు జరిగా యని మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్ ఆరోపించారు.డిసిసి కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకారపు భాస్కర్ రెడ్డి పలువురు కాంగ్రెస్ పార్టీకి చెందిన కార్పొరేటర్లు మాజీ కార్పొరేటర్లతో కలిసి ఏర్పాటు చేసిన సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ మాట్లాడుతూ మేయర్ సునీల్ రావు స్మార్ట్ సిటి విధులను దండుకున్నారని బీఆర్ఎస్ కార్పొరేటర్లు ఫిర్యాదు చేసిన విషయం గుర్తు చేసారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మున్సిపల్ అభివృద్ధి పై సమీక్ష సమావేశం నిర్వహిస్తే దీన్ని రాద్ధాంతం చేస్తున్న మేయర్ మంత్రిని విమర్శించే హక్కు లేదన్నారు. 20ఏళ్ల పాటు రాజకీయంలో ఉన్న మేయర్కు ప్రొటో కాల్ తెలియక పోవడం విడ్డూరంగా ఉందని ఎద్దేవా చేశారు. సునీల్ రావు మర్యాద పూర్వకంగా బండి సంజయ్ ను సన్మానించడంలో తమకు ఎలాంటి అభ్యంతరం లేదని, మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబులను ఎందుకు సన్మానించలేదని ప్రశ్నించారు. ఇకనైనా మేయర్ సునీల్ రావు రాజకీయ అవగాహన కలిగిన వ్యక్తిగా మాట్లాడాలని వ్యక్తిగత ఆరోపణలు మానుకోవాలని సూచించారు.ఈ సమావేశంలో కార్పొరేటర్లు కాసెట్టి శ్రీనివాస్, సరళ ప్రసాద్, గంట కళ్యాణి, వైద్యుల అంజన్ కుమార్, ఆకుల ప్రకాష్, చాడగొండ బుచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కరీంనగర్ పట్టణ మహిళా ఫోటోగ్రాఫర్ ఫోటో ట్రేడ్ ఎక్స్ ఫోన్ ఆవిష్కరణ

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



ఈనెల 26 27 28 తేదీలలో హైదరాబాదులో జరిగే ఫోటోగ్రాఫర్ పండుగ ఫోటో ట్రేడ్ ఎక్స్పో గోడపత్రులను కిమ్స్ కళాశాలల అధినేత డాక్టర్ పేర్ల రవీందర్రావు చేతుల మీదుగా మహిళా ఫోటో ప్రతినిధులు కటకం స్రవంతి గాలి పెల్లి స్రవంతిల ఆధ్వర్యంలో ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహిళా ఫోటోగ్రాఫర్ లక్ష్మి ,నిర్మల, రజిత ,జిల్లా అధ్యక్షుడు సిరి రవి ,కోశాధికారి లక్ష్మణ్, పట్టణ కార్యదర్శి నాగిశెట్టి రమేష్, సుధాకర్ ,రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

## గోదావరిఖని నుండి తమిళనాడు అరుణాచల దేవస్థానానికి ప్రత్యేక సూపర్ లగ్జరీ బస్సులు

### -కరీంనగర్ రీజియన్ రీజనల్ మేనేజర్ ఎన్.సుచరిత

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



తేది.21.07.2024 గురు పౌర్ణమిని పురస్కరించుకొని భక్తుల సౌకర్యార్థం కరీంనగర్ రీజియన్ లోని గోదావరి ఖని డిపో నుండి తమిళనాడు లోని అరిణాచల పుణ్యక్షేత్రానికి ప్రత్యేక బస్సు సౌకర్యం ఏర్పాటు చేయడం జరిగిందనీ కరీంనగర్ రీజియన్ రీజనల్ మేనేజర్ ఎన్. సుచరిత ఒక ప్రకటనలో తెలిపారు. తేది. 19.07.2024 శుక్రవారం రాత్రి 07.00 గం.లకు గోదావరిఖని లో బయలుదేరే ఈ బస్సు అదేరోజు రాత్రి గం.08.45 ని.లకు కరీంనగర్ నుండి బయలుదేరుతుంది. కరీంనగర్ నుండి అరుణాచల పుణ్యక్షేత్రానికి వెళ్లు క్రమములో భక్తులకు శ్రీకాణిపాక వరసిద్ది వినాయక దేవస్థానం, శ్రీ మహాలక్ష్మి టెంపుల్/ గోల్డెన్ టెంపుల్, వేలూర్ దర్శనము చేసుకొను అవకాశము ఉంటుంది. ఈ బస్సు తేది. 20.07.2024 శనివారం రోజు రాత్రి 08.00 గం.లకుఅరుణాచలం చేరికుంటుంది. అరుణాచల గిరి ప్రదక్షిణ/ దర్శనం అనంతరం తేది.21. 07.2024 రోజు సాయంత్రం 05.00 గం.లకు బయలుదేరి తిరుగు ప్రయాణములో శ్రీ జోగేలాంబ దేవస్థానం, అలంపూర్– గద్వాల మీదుగా తేది. 22.07.2024 సాయంత్రం 06.00 గం.లకు కరీంనగర్–గోదావ రిఖని చేరుకుంటుంది.ఈ ప్రత్యేక బస్సులో గోదావరిఖని/కరీంనగర్ నుండి అరుణాచలం వరకు ఛార్జీలు పెద్దలకు గోదావరిఖని నుండి (రూ.లు) 4850/- ,పిల్లలకు 4050/-కరీంనగర్ నుండి రూ.లు 4500/- పెద్దలకు ,3800/- పిల్లలకు వున్నాయి.ఈ సర్వీసుకు సంబంధించి ముందస్తు రిజర్వేషన్ కొరకు మా వెబ్సైట్ www.tsrtconline.in లో సర్వీసు నంబర్ 69999 ను ఎంపిక చేసుకొని ముందస్తు రిజర్వేషన్ చేసుకోగలరని కోరారు.

## అంగన్ వాడీలలో పిల్లలను చేర్పించండి

### -సిడిపిఓ భాగ్యలక్ష్మి

**సూర్య, హుజురాబాద్**



పూర్వ పాఠశాల పిల్లలను అంగన్ వాడి లలో చేర్పించాలని, తద్వారా అంగన్ వాడి కేంద్రాలలో అందించే పోషక పదార్థాలతో ప్రయోజనం పొందుతారని హుజురాబాద్ సిడిపిఓ భాగ్యలక్ష్మి అన్నారు. సోమవారం హుజురాబాద్ పట్టణంలోని మామిండ్లవాడలో మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే అమ్మ మాట – అంగన్ వాడి బాట కార్యక్రమంలో భాగంగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం అంగన్ వాడిలను బలోపేతం చేయడం కోసం అంగన్ వాడి టీచర్లకు శిక్షణ కార్యక్రమం అందించిందని అన్నారు. అంగన్ వాడి కేంద్రాలలో మంచి ఆహారంతో పాటు విద్యను కూడా అందిస్తున్నట్లు ఆమె తెలిపారు. పూర్వ పాఠశాల పిల్లలను అంగన్ వాడిలలో తప్పనిసరిగా చేర్పించి వారి అభివృద్ధికి తోడ్పడాలని తల్లిదండ్రులకు ఆమె విజ్ఞప్తి చేశారు. పట్టణంలోని బుడగ జంగం కాలనీలో సైతం ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్ వైజర్ తిరుమల, అంగన్ వాడి టీచర్లు జ్యోతి, ఫాతిమా, జ్యోతి రాణి, ఆయాలు, తల్లులు తదితరులు పాల్గొన్నారు.

## కన్యకా పరమేశ్వరి చాలీసా పారాయణం

**సూర్య, చొప్పదండి**



చొప్పదండి మండల ఆర్యవైశ్య సంఘాల సమాఖ్య ఆధ్వర్యంలో 41 రోజుల పాటు వాసవి కన్యకా పరమేశ్వరి మాత చాలీసా పారాయణము చేయడం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు.అందులో భాగంగా సోమవారం కొల్లూరి ఆనందం – విజయ దంపతుల గృహం లో మాత పారాయణం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో లో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో చొప్పదండి వైశ్యభవన్ లోని వాసవి కన్యకా పరమేశ్వరి మాత విగ్రహ ప్రతిష్ట వార్షికోత్సవం వరకు భక్తుల గృహం నందు పారాయణము చేయడం జరుగుతుందని తెలిపారు.

## మృతుడి కుటుంబానికి మాజీ సర్పంచ్ పరామర్శ

**సూర్య, వీణవంక**



వీణవంక మండలం రెడ్డిపల్లి గ్రామానికి చెందిన ఒడ్డేపల్లి రాజయ్య అనారోగ్యంతో మరణించారు. విషయం తెలుసుకున్న రెడ్డిపల్లి మాజీ సర్పంచ్ పోతుల నర్సయ్య వారి ఇంటికి వెళ్లి ఆందోళన వ్యక్తం చేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి తక్షణ సహాయం నిమిత్తం మృతుడి కుమారుడికి 2000 రూపాయలను అందించి మానవత్వాన్ని చాటుకున్నారు. మాజీ సర్పంచ్ వెంట మాజీ ఉప సర్పంచ్ మాడ విజేందర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ ఒడ్డేపల్లి లక్ష్మీ – భూమయ్య, మాజీ వార్డు మెంబర్లు మాడ రవీందర్ రెడ్డి, మధునయ్య, అరుణ లతో పాటు పలువురు గ్రామస్తులు ఉన్నారు.

## బిజెపి కార్పొరేటర్ కోలగని శ్రీనివాస్ దాతృత్వం... నేపాల్ పిల్లల చదువుల కోసం చేయూత...

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



కరీంనగర్ నగర పాలక సంస్థ ఒకటో డివిజన్ తీగల గుట్టపల్లి కార్పొరేటర్ కోలగని శ్రీనివాస్ నేపాల్ కు చెందిన నిరుపేద విద్యార్థుల చదువుల కోసం చేయూతనందించారు. నేపాల్ కు చెందిన సంతోష్ కళావతి అనే దంపతులు బతుకు తెరువు కోసం కరీంనగర్ కు వచ్చి ఫాస్ట్ ఫుడ్ సెంటర్లో పనిచేస్తూ జీవన ఉపాధి కొనసాగిస్తున్నారు. వీరికి ఇద్దరు కుమారులు ఆసీస్ (10), కార్తీక్ ( 8), ఒక కుమార్తె సాన్విక (6) ఉన్నారు. పిల్లలను చదివించలేని నిరుపేద పరిస్థితుల్లో తల్లిదండ్రులు ఉన్న విషయాన్ని కార్పొరేటర్ కొలగని శ్రీనివాస్ దృష్టికి తీసుకు వెళ్లడంతో ఆయన వెంటనే స్పందించి తీగలగుట్టపల్లి ప్రాథమిక ఉన్నత పాఠశాలలో చేర్పించారు. పిల్లలకు అవసరమైన నోట్ బుక్స్, స్కూల్ బ్యాగ్ ఇతర సామాగ్రిని కార్పొరేటర్ శ్రీనివాస్ అందించారు. పిల్లల తల్లిదండ్రులు ఈ సందర్భంగా కార్పొరేటర్ కోలగని శ్రీనివాస్ కు కృతజ్ఞతలు తెలియజేశారు.

## నర్సింగాపూర్ వారాహి నవరాత్రి ఉత్సవాలు

**సూర్య, వీణవంక**



వీణవంక మండలం నర్సింగాపూర్ గ్రామంలో శ్రీ కిషన్ ప్రసాద్ రావు మెమోరియల్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో నూతనంగా నిర్మాణం చేయబడిన శ్రీ పాదుకా పీఠం నందు వారాహి నవరాత్రి ఉత్సవాలు తొమ్మిదవ రోజు సందర్భంగా వారాహి అమ్మవారికి సహస్ర పుష్పార్చన, శ్రీ చక్ర అభిషేకం, కుంకుమార్చన, ప్రత్యేకంగా వారాహి హోమం, పూర్ణాహుతి, శ్రీ పాదుకాపీఠం వ్యవస్థాపకులు డి. ఫణీంధర్ రావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు భక్తిశ్రద్ధలతో అమ్మవారి నామస్మరణతో హోమంలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం భక్తులకు నిర్వాహకులు తీర్థప్రసాదాలు అందించారు.

## బదిలీ అయిన ఉపాధ్యాయులకు సన్మానం

**సూర్య, చొప్పదండి**



జడ్పిహెచ్ఎస్ రుక్మాపూర్ పాఠశాలలో బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు, పాఠశాలకు నూతనంగా వచ్చిన ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానం చేశారు.ఈ కార్యక్రమ ంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి. రఘు కిషోర్ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో, ఉన్నత చదువులు చదివి గొప్పగా ఎదగాలని సూచించడం జరిగింది కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీధర్ ,మల్లికార్జున్, అంజయ్య సురేందర్, శ్రీ వాణి ఉమాదేవి శారద, సరోజ ,శ్రీనివాస్ ప్రైమరీ ప్రధానోపాధ్యాయులు ఋష్యేంద్రమని, పుష్పలత, యశోద సిఆర్పిలు సురేందర్ ,రమేష్ పాల్గొన్నారు.



# సూర్య

www.suryaa.com

రాజన్నసిరిసిల్ల

మంగళవారం 16 జూలై 2024 7


# చందుర్తి-మోత్కురావుపేట రోడ్ నిర్మాణం త్వరితగతిన పూర్తి చేయాలి

## -అటవీ శాఖ నుండి అనుమతులు సాధ్యమైనంత త్వరగా వచ్చేలా చూడాలి

## -ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్

**సూర్య చందుర్తి**



చందుర్తి మండల కేంద్రం నుండి మోత్కురావుపేట వరకు ప్రగతిలో ఉన్న రోడ్ నిర్మాణం త్వరితగతిన పూర్తి చేసేందుకు తగిన చర్యలు చేపట్టాలని ప్రభుత్వ విప్, వేములవాడ శాసనస భ్యులు ఆది శ్రీనివాస్ అధికారులను ఆదేశించారు.సోమవారం చందుర్తి – మోత్కురావుపేట వరకు నిర్మిస్తున్న రోడ్ ను జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తో కలిసి విప్ క్షేత్ర స్థాయిలో సందర్శించి, రోడ్ నిర్మాణాన్ని పూర్తి చేయడానికి చేపట్టాల్సిన చర్యలపై ఆరా తీశారు.అటవీ శాఖ, ఆర్&బి శాఖ అధికారులు రోడ్ నిర్మాణానికి చేపడుతున్న చర్యలను ప్రభుత్వ విప్, జిల్లా కలెక్టర్ కు వివరించారు. 6.5 కిలోమీటర్ల రోడ్ నిర్మాణం ఇప్పటికే పూర్తయిందని ఆర్&బి ఏఈ వివరించారు. 3.4 కిలోమీటర్ల రోడ్ నిర్మాణం కోసం అటవీ శాఖ నుండి అనుమతి రావాలని పేర్కొన్నారు. నిర్మాణానికి సంబంధించి అటవీ శాఖ నుండి అనుమతి వచ్చేలా చర్యలు తీసుకోవాలని జిల్లా అటవీ శాఖ అధికారిని ప్రభుత్వ విప్ ఆదేశించారు. క్షేత్ర స్థాయిలో రాకపోకలకు ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని సూచించారు. సందర్శనలో అటవీ శాఖ అధికారి బాలామణి, ఆర్డీఓ రాజేశ్వర్, ఆర్&బి ఏఈ సతీష్, స్థానిక ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## ముదిరాజుల హామీలను నెరవేర్చాలి

**సూర్య సిరిసిల్ల టౌన్**



రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన దాని ప్రకారం ముదిరాజుల సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ ముదిరాజ్ మహాసభ నాయకులు డిమాండ్ చేశారు.సిరిసిల్ల ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలంగాణ ముదిరాజ్ మహాసభ నాయకులు కోడి అంతయ్య, పర్శ హన్మండ్లు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో అభయహస్తం కింద ముదిరాజులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరారు.ముదిరాజులను బిసి-డి నుంచి బీసీ ఏకు వెంటనే మార్చాలని,ముదిరాజ్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేసి 1000 కోట్ల నిధులు మంజూరు చేయాలని కోరారు.చెరువులు,కుంటల పై ముదిరాజులకు,బెస్తలకు సంపూర్ణ హక్కులు కల్పిస్తూ చట్టం తేవాలన్నారు. మత్స్యకారుల అభివృద్ధికి వివిధ పథకాల కింద 70% సబ్సిడీతో మంజూరు చేయాలని ఇందుకై 1000 కోట్లు కేటాయించాలని వారి డిమాండ్ చేశారు.

## అమ్మ మాట-అంగన్వాడి బాట కార్యక్రమం ప్రారంభం

**సూర్య బోయినపల్లి**



ఐసిడిఎస్ ఆధ్వర్యంలో బోయినపల్లి మండలకేంద్రంలో అమ్మ మాట – అంగన్వాడి బాట కార్యక్రమంలో భాగం గా విద్యార్థులతో ర్యాలీని నిర్వహిం చారు. ఈ సందర్భంగా అంగన్ వాడి టీచర్లు మాట్లాడుతూ అంగన్వాడి పాఠశాలల్లో కొత్త పాఠ్యప్రణాళిక రూపొం దించడం జరిగిందని పిల్లలకు నాణ్యమైన చదువుతో పాటు ఆటలుపాటలు,కథలు,స్వేచ్ఛ,కలిపిస్తూన్నామని అలాగే ఉచిత భోజనం కూడా అందిస్తున్నామని అన్నారు.అంగన్వాడి కేంద్రంలో మూడు నుంచి ఐదు సంవత్సరాల వయసు గల పిల్లల్లో మేధో వికాస అభివృద్ధి నైతిక అభివృద్ధి సామాజిక అభివృద్ధి వికసించే విధంగా పిల్లల భవిష్యత్తు తీర్చిదిద్దే విధంగా బోధనా పద్ధతి రూపొందించామని అన్నారు.ప్రైవేటు పాఠశాలకు దీటుగా అంగన్వాడీ కేంద్రంలో విద్య నేర్పించబడుతుందని తల్లులకు ఇంటింటికి వెళ్లి గృహ సందర్శన ద్వారా వారికి అవగాహన కల్పించడం జరిగిందని అన్నారు. అంగన్వాడి సెంటర్లో కల్పిస్తున్న సేవలను వివరిస్తూ ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో,అంగన్వాడి టీచర్లు రాజ్యలక్ష్మి, రజిత,భవాని ఉన్నారు

## విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ

**సూర్య చందుర్తి**



చందుర్తి మండల కేంద్రంలో ఎస్సీ సాంఘిక సంక్షేమ వసతి గృహంలో 65 మంది విద్యార్థులకు సోమవారం సంక్షేమ వసతి గృహాధికారి రవీంద్ర స్వామి నోట్ బుక్ లను పంపిణీ చేశారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమ వసతి గృహ విద్యార్థులకు ప్రభుత్వం అన్ని వసతులను కనిపిస్తున్నట్లు తెలిపారు.

## ఘనంగా అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమం

**సూర్య వేములవాడ,**



వేములవాడ అర్బన్ రూరల్ గ్రామాలైన మారూపాక, తెట్టేకుంట, చంద్రగిరి, అనుపురం, నాంపల్లి, రుద్రవరం, చింతలటన, చిర్లవంచ, మల్లారం, హన్మాజిపేట, బొల్లారం గ్రామాలలో సోమవారం అమ్మమాట అంగన్వాడి బాట కార్యక్రమం నిర్వహించారు. వేములవాడ పట్టణంలోని మహాలక్ష్మి వీధిలో అమ్మ మాట అంగన్ వాడి బాట కార్యక్రమాన్ని సిడిపిఓ ఎల్లయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా ర్యాలీ నిర్వహిస్తూ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ మారం కుమార్, సూపర్వైజర్ లు కనకమ్మ, నిర్మల, అంగన్వాడి టీచర్లు శోభ, సరస్వతి, సరోజన, మునెమ్మ, శ్రీవాణి, జ్యోతి, మోక్షారాణిలు, వజ్రామ్మ, స్వరూప, పద్మ, మల్లీశ్వరి, ఉజ్వల, విమల, విజయ అనిత, శ్యామల, ఉమా, స్వరూప, అమృత, భారతి, శాత్రాజుపల్లి, అంగన్వాడి టీచర్లు జ్యోతి, లక్ష్మినరసమ్మ, అరుణ, గ్రామపంచాయతీ కార్యదర్శి, హై స్కూల్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

### ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో...

## “ఆషాడం గోరింటాకు.”- “మెహందీ డిజైన్స్” కాంపిటేషన్..

**- ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ ఆధ్వర్యంలో నిర్వహణ..**

**-ప్రిన్సిపాల్ ప్రో.. వి విజయలక్ష్మి**

**సూర్య గంభీరావుపేట**



గంభీరావుపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సోమవారం రోజున ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ ఆధ్వర్యంలో “ ఆషాడం గోరింటాకు- మెహందీ డిజైన్ “కాంపిటేషన్” నిర్వహిం చారు ప్రిన్సిపాల్ విజయలక్ష్మి మాట్లాడుతూ ఈ కాంపిటేషన్ లో సుమారు 60 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ప్రస్తుత కాలంలో అమ్మాయిలకు మెహందీ డిజైన్ మంచి ఉద్యోగ ఉపాధి అవకాశంగా ఉందని, అదేవిధంగా కాలానుగుణంగా వాతావరణంలో వచ్చే మార్పుల వలన మన శరీరం ఎలాంటి వ్యాధులకు గురికాకుండా గోరింటాకు ఉపయోగపడుతుందని తెలిపారు. ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ కోఆర్డినేటర్ వాణి మాట్లాడుతూ అమ్మాయిలు ఉన్నత విద్యతోపాటు మెహేంది డిజైన్స్ లాంటి వృత్తివిద్య కోర్సులు కూడా నేర్చుకోవాలని వీటి ద్వారా భవిష్యత్తులో తొందరగా ఆర్థికంగా స్థిరపడే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ఇట్లాదాసు బి శ్రీవల్లి ఆది విష్ణు మనోహర్ శ్రీనివాస్ భిక్షమయ్య కృష్ణ ప్రసాద్ విజయ్ మహేష్ లు పాల్గొన్నారు.



## గంజాయిపై ఉక్కుపాదం

**-మత్తు పదార్థాలను కనిపెట్టడానికి పోలీస్ జాగిలాలతో తనిఖీలు**

**-పాల్పడితే కఠిన చర్యలు తప్పవు**

**-వేములవాడ టౌన్ సిఐ వీరప్రసాద్**

**సూర్య వేములవాడ,**



వేములవాడ పట్టణ పరిధిలోని బస్టాండ్, పాన్ షాప్ లు, కిరణ షాప్, మొదలగు ప్రాంతాల్లో గంజాయి అక్రమ రవాణాను నిరోధించడానికి నార్కోటిక్స్ విభాగంలో ప్రత్యేక శిక్షణ పొందిన పోలీస్ జాగిలాలతో సోమవారం తనిఖీలు చేపట్టడం జరిగిందని టౌన్ సిఐ వీరప్రసాద్ అన్నారు.ఈ సందర్భంగా సిఐ వీర ప్రసాద్ మాట్లాడుతూ యువత భవిష్యత్తును నాశనం చేస్తూ,అక్రమార్జనే ధ్యేయంగా నిషేధిత గంజాయిని రవాణా చేసే వ్యక్తులను పట్టుకోవడానికి వాహన తనిఖీలు చేపట్టడంతో పాటు పోలీస్ జాగిలాల సహాయంతో కూడా వారిని పట్టుకోవడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో జిల్లాలో మత్తు పదార్థాల నిర్మూలనే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందని, జిల్లాలో విస్తృత కార్యక్రమాల ద్వారా ప్రజలకి మత్తు పదార్థాల వల్ల కలుగు అనార్థాల గురించి అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది అన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎవరైనా వ్యక్తుల వద్ద , పాన్ షాప్ లలో కిరాణా షాపుల్లో మరే ఇతర షాపుల్లో నైనా ప్రభుత్వం నిషేధించిన గంజాయి, మత్తు పదార్థాలు కలిగి ఉన్నా లేక విక్రయిస్తున్నట్లు సమాచారం ఉంటే ప్రజలు వెంటనే డయల్ 100 లేదా దగ్గరలో ఉన్న పోలీస్ స్టేషన్ లో సమాచారం అందించాలని సమాచారం అందించిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని తెలిపారు.



## శ్రీవైష్ణవ రజతోత్సవ వాల్ పోస్టర్ ఆవిష్కరణ

**సూర్య సిరిసిల్ల టౌన్**



ఈనెల 20న రాష్ట్ర రాజధానిలో జరిగే శ్రీవైష్ణవ సంఘం రజతోత్సవ వేడుకల్ని విజయవంతం చేయాలని శ్రీ వైష్ణవ సంఘం సిరిసిల్ల శాఖ పిలుపు నిచ్చింది.ఈ మేరకు సిరిసిల్లలో రజతోత్సవ ఆహ్వాన వాల్ పోస్టర్ ను ఆవిష్కరించారు.సిరిసిల్ల శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థాన ఆవరణలో శ్రీ వైష్ణవ సేవా సంఘం ఆధ్వర్యంలో ఈనెల 20వ తేదీన హైదరాబాద్ లో తలపెట్టిన శ్రీ వైష్ణవ సేవా సంఘం రజతోత్సవ వేడుకలకు సంబంధించిన వాల్ పోస్టర్ ను ఆవిష్కరించారు.జిల్లా వ్యాప్తంగా ఉన్న శ్రీ వైష్ణవ సేవా సంఘ సభ్యులు సకాలంలో ఇట్టి కార్యక్రమానికి హాజరుకావాలని జిల్లా అధ్యక్షులు మారిగంటి శ్రీకాంత్,ప్రధాన కార్యదర్శి రింగరి శ్రీనివాస చార్యులు పిలుపునిచ్చారు.ఈ పోస్టర్ ఆవిష్కరణలో చిగురాల శ్రీనివాస చార్యులు,నమిలికొండ రంగాచార్యులు,నరసింహ మూర్తి,మోహన మూర్తి, శేషు,వేణుగోపాల చారి, రాము,ప్రవీణ్ ఆచార్య తదితరులు పాల్గొన్నారు.

## గౌడ సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

**-అధ్యక్షుడిగా బండారి మహేందర్ గౌడ్**

**సూర్య బోయినపల్లి**



బోయినపల్లి మండలం తడగొండ గ్రామ నూతన గౌడ సంఘం అధ్యక్షులుగా బండారి మహేందర్ గౌడ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సోమవారం గౌరవ అధ్యక్షులు ఉయ్యాల రమేష్ గౌడ్ ఆధ్వర్యంలో గ్రామ గౌడ సంఘం వద్ద సమావేశం ఏర్పాటు చేసి ఎన్నికలు నిర్వహించారు. ఉపాధ్యక్షులుగా నేరెళ్ల అనిల్ గౌడ్, ఉయ్యాల బాలాజీ గౌడ్ ,ప్రధాన కార్యదర్శి ఉయ్యాల బాలరాజు గౌడ్, సంయుక్త కార్యదర్శి జాగిరి లక్ష్మీపతి గౌడ్, క్యాషియర్ గా చింతలకోటి మహేష్ గౌడ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికైన నూతన కార్యవర్గం మాట్లాడుతూ గౌడ సంఘం అభివృద్ధికి మా వంతు కృషి చేస్తామని ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు ప్రతి ఒక్క సభ్యునికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ ఉయ్యాల శ్రీనివాస్ గౌడ్, గౌడ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి, సంక్షేమం అమలులో మంథని ప్రాంతాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతాం

## - వార్డులలో పెండింగ్ రోడ్డు డ్రైయిన్ నిర్మాణ పనులు ప్రారంభం
## - వెజ్ నాన్ వెజ్ మార్కెట్ నిర్మాణ పనులు ప్రారంభించాలి
## - రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు శంకుస్థాపన

**సూర్య మంథని**

సోమవారం రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు మంథని పట్టణంలోనీ పోచమ్మ వాడలో 8 లక్షల లీటర్ల కెపాసిటీ గల వాటర్ ట్యాంక్ తో పాటు 25 కిలో మీటర్ పైప్ లైన్ నిర్మాణ పనులకు పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ, జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ, తో పాటు ప్రజాప్రతినిధులతో కలిసి శంకుస్థాపన చేసి, మంథని పట్టణంలో గురుకుల పాఠశాల ఆవరణలో వన మహోత్సవం కార్యక్రమం క్రింద మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు మాట్లాడుతూ మంథని పట్టణ వాసులకు త్రాగునీటి సమస్యలు పరిష్కరించేందుకు అమృత్ పథకం 2.0 క్రింద 12 కోట్ల 10 లక్షల ఖర్చు 8 లక్షల లీటర్ల సామర్థ్యం గల వాటర్ ట్యాంక్, 25 కిలోమీటర్ల పైప్ లైన్ పనులు చేపట్టామని తెలిపారు. మంథని ప్రాంతంలో బడుగు, బలహీన వర్గాల సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తున్నామని, రాష్ట్రంలోనే మంథని ప్రాంతాన్ని సంక్షేమం, అభివృద్ధిలో ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు పెద్దపల్లి ఎంపీతో కలిసి పని చేస్తున్నామని అన్నారు. మంథని పట్టణంలో ఉన్న వార్డులకు కోటిరూపాయల చొప్పున అందించి మిగిలిన రోడ్లు, డ్రైయిన్ల నిర్మాణ పనులు ప్రారంభి ంచామని అన్నారు. ఆధునాతన హంగులతో 4 కోట్లతో వెజ్, నాన్ వెజ్ మార్కెట్ నిర్మాణం చేపట్టామని, 15 రోజుల లోపు ఆ పనులకు శంకుస్థాపన చేసి, నెల రోజుల వ్యవధిలో మార్కెట్ పనులు ప్రారంభించాలని, అదే విధంగా మూడు కోట్ల రూపాయలతో పురపాలక సంఘం కార్యాలయం ఏర్పాటు చేస్తున్నామని, దీనికి 10 రోజుల లోపు శంకుస్థాపన చేసే విధంగా పనులు మొదలు పెట్టాలని మంత్రి సూచించారు. డంపింగ్ యార్డ్ సమస్య పరిష్కారం కోసం రెండు కోట్ల రూపాయలతో ఏక్లాస్ పూర్ శివారున షెడ్స్ నిర్మిస్తామని అన్నారు. మంథని పట్టణంలో సోలార్ విద్యుత్ దీపాల ఏర్పాటుకు ప్రణాళికలు రూపొందిస్తున్నా మని అన్నారు. అభివృద్ధి పనులు ప్రజా ప్రతినిధుల నుంచి ఎటువంటి ఇబ్బందులు ఎదురు కావని, పోచమ్మ వాడలో చేపట్టిన వాటర్ ట్యాంక్, పైప్ లైన్ పనులు నాణ్యతతో సకాలంలో పూర్తి చేయాలని మంత్రి అన్నారు. ప్రజాపాలన దరఖాస్తులలో ఇంటి స్థలం ఉండి ఇల్లు లేని వారు ఎంతమంది, ఇండ్లు, ఇంటి స్థలం లేనివారు ఎంతమంది దరఖాస్తు చేసుకున్నారు జాబితా సిద్ధం చేయాలని, ఆ దరఖాస్తులు క్షేత్రస్థాయిలో పరిశీలించి వాస్తవిక పరిస్థితులతో కూడిన రిపోర్ట్ రూపొందించాలని అన్నారు. యువకులు టెన్నీస్ ఆడుకునేందుకు సింథటిక్ కోర్ట్, పట్టణంలో స్విమ్మింగ్ పూల్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని, దానికి సంబంధించి అవసరమైన స్థలం సిద్దం చేయాలని అన్నారు. మంథని పట్టణ అభివృద్ధికి మాస్టర్ ప్లాన్ రూపొందించాలని మంత్రి సూచించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ మాట్లాడుతూ, ఎంపీగా ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత తొలిసారి మంత్రి శ్రీధర్ బాబుతో కలిసి మంథనికి రావడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ప్రజా పాలనలో ప్రజలకు ఉపయోగపడే అభివృద్ధి పనులు నిర్దేశిత గడువులోగా పూర్తి చేసేలా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మన మంత్రి శ్రీధర్ బాబు సమన్వయంతో పని చేస్తున్నారని ఎంపీ తెలిపారు.కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, మంథని పట్టణంలో పైప్ లైన్ వేసి రెండు వేల ఇండ్లకు



నూతనంగా నల్లా కనెక్షన్లు అందించడం జరుగుతుందని, గతంలో మిస్సైన ఇండ్లను కవర్ చేస్తామని అన్నారు. ప్రస్తుతం ఉన్న నీటి ట్యాంకు సామర్థ్యాన్ని సైతం రెట్టింపు చేస్తూ ఎనిమిది లక్షల లీటర్ల సామర్థ్యం గల వాటర్ ట్యాంక్ ప్రభుత్వం నిర్మిస్తుందని, ఈ పనులను నాణ్యతతో సంబంధిత ఏజెన్సీలు త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ కోరారు. అనంతరం మంథని గురుకుల పాఠశాలలో నిర్వహించిన వన మహోత్సవం కార్యక్రమంలో మంత్రి, ఎంపి, జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్, ప్రజాప్రతినిధులు పాల్గోనీ మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, వర్షాలు సరైన సమయానికి పడాలని, ఉష్ణోగ్రతలు తగ్గాలని, మన పర్యావరణాన్ని మనం కాపాడుకోవాలని, దీని కోసం మొక్కల పెంపకం చాలా కీలకమనీ మంత్రి అన్నారు. కలుషితమైన వాతావరణం నిర్మూలించడం చాలా కీలకమని, దీనికోసం చెట్లు చాలా అవసరమని మంత్రి అన్నారు. చెట్ల గొప్పతనంపై విద్యార్థులకు వివరిస్తూ వారిని వన మహోత్సవ కార్యక్రమంలో భాగస్వామ్యం చేయాలని, ప్రతి పౌరుడు తమ బాధ్యతగా పచ్చదనాన్ని పెంచాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మంథని మునిసిపల్ చైర్ పర్సన్ రమాదేవి, మంథని రెవెన్యూ డివిజన్ అధికారి వి.హనుమా నాయక్, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# శ్రావణంలో బ్రేక్ దర్శనం

## - భక్తుల కోసం అత్యాధునిక 96 వసతి గదులు - ఆగస్టులో అందుబాటులోకి గుడి చెరువు బండ్ పార్క్
## - ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ - వీటీడీఏ, వేములవాడ ఆలయ అభివృద్ధిపై సమీక్ష
## - హాజరైన కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఈఓ

**సూర్య వేములవాడ**

ఈ శ్రావణ మాసంలో వేములవాడ రాజన్న ఆలయంలో బ్రేక్ దర్శనానికి ఏర్పాట్లు చేయిస్తున్నామని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. వీటీడీఏ, వేములవాడ ఆలయ అభివృద్ధిపై వేములవాడ రాజన్న ఆలయ ఈఓ గెస్ట్ హౌస్ లో కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఈఓ వినోద్ రెడ్డి తో కలిసి ప్రభుత్వ విప్ సోమవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజన్న ఆలయంలో ఈ శ్రావణ మాసంలో బ్రేక్ దర్శనం చేసుకునేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని ఈఓ వెల్లడించారు. రాజన్న గుడి చెరువులో భక్తుల కోసం అత్యాధునిక వసతులతో రూ. 32 కోట్ల అంచనాలతో 96 గదులు నిర్మించనున్నామని, ఈ మేరకు ప్రణాళిక సిద్ధం చేస్తున్నామని తెలిపారు. బద్ది పోచమ్మ ఆలయ నిర్మాణ పనుల పురోగతి పై అడిగి తెలుసుకున్నారు. గుడి చెరువులో బండ్ అండ్ పార్క్ నిర్మాణంలో భాగంగా ఆగస్టు నెలాఖరులోగా పూర్తి చేస్తామని చెప్పారు. నటరాజ, సూర్య నమస్కారం విగ్రహాలు, అంఫీథియేటర్, ఇంటర్నల్ పాత్ వే, జోన్ వన్ ప్లాంటేషన్ పూర్తి కాగా, లాండ్ స్కేప్, గ్రానైట్ ఫ్లోరింగ్ తదితర పనులు 80 శాతం పూర్తి అయ్యాయని తెలిపారు. వీటీడీఏ పనుల్లో భాగంగా ఎంపీడీఓ కార్యాలయం ఆవరణలో రూ. 2 కోట్లతో మున్సిపల్ పార్క్ నిర్మాణ పనులు తుది దశలో ఉన్నాయని తెలిపారు. రూ. 30 లక్షలతో రాజన్న ఆలయం సమీపంలో అంబేద్కర్ విగ్రహం వద్ద తీర్చిదిద్దనునామని మున్సిపల్ కమిషనర్ అన్వేష్ తెలిపారు. ఇక్కడ ఆర్డీవో రాజేశ్వర్, టూరిజం శాఖ డీఈ విద్యాసాగర్, జేఈ జీవన్, ఆలయ ఈఈ రాజేష్, డీఈ రఘునందన్, రామేశ్వర్ రావు, మున్సిపల్ కమిషనర్ అన్వేష్, ఆర్ అండ్ బీ ఏఈ సతీష్, డీటీసీపీఓ అన్సారీ తదితరులు పాల్గొన్నారు.





# ఘనంగా శాకంబరీ ఉత్సవాలు

## - చామగడ్డల మాలల అలంకరణలో దుర్గాభవానీ అమ్మవారు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



కరీంనగర్ మండలం నగునూర్‌లోని శ్రీ దుర్గాభవానీ ఆలయంలో ఆలయ ధర్మాధికారి, వేదపండితులు పురాణం మహేశ్వర శర్మ ఆధ్వర్యంలో జరుగుతున్న ఆషాడ శాకాంబరీ ఉత్సవాలలోభాగంగా సోమవారం అమ్మవారిని చామగడ్డల మాలలతో అలంకరించారు. ఆలయ అర్చకులు అమ్మవారికి విశేష హారతులు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజల్లో ఆలయ ఫౌండర్ వంగల లక్ష్మన్, కార్పోరేటర్ వంగల శ్రీదేవి, ఆలయ కమిటి బాధ్యులు, భక్తులు పాల్గోన్నారు.

# ప్రజావాణి సమస్యలను పరిష్కరించాలి

## - జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్



**సూర్య జగిత్యాల**

ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే సమస్యలను అధిక ప్రాధాన్యతతో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం జగిత్యాల సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి 91 ఫిర్యాదులు, వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు ఎన్నో వ్యయప్రయాసలకు ఓర్చి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ డెంగ్యూ కేసులు పెరుగుతున్నాయని, అన్నీ ఆఫీసుల్లో ఫాగ్ స్ప్రే చేపియాలని, జిల్లా అంత చేసి మన ఆఫీసు కూడా సానిటేషన్ చేయాలని అధికారులకు ఆదేశాలు. జారీ చేశారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు పి. రాంబాబు, గౌతమ్ రెడ్డి, జగిత్యాల, కోరుట్ల, మెట్ పల్లి ఆర్డిఒలు మధు సుధన్, ఆనంద్ కుమార్, ఎన్. శ్రీనివాస్, కలెక్టరేట్ ఏ.ఓ. హన్మంతరావు, వివిధ జిల్లా అధికారులు, కలెక్టరేట్ పర్యవేక్షకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# వ్యక్తిపై కత్తితో దాడి

**సూర్య మల్యాల**

మల్యాల మండలంలోని మ్యాడంపల్లి గ్రామంలో వ్యక్తిపై కత్తితో దాడి చేసిన ఘటనఆదివారం రాత్రి చోటుచేసుకుంది. మ్యాడంపల్లి గ్రామానికి చెందినగుర్రం మల్లయ్య తన పనులు ముగించుకుని ఇంటికి వస్తున్న క్రమంలో అదే గ్రామానికి చెందిన భాసవేణి అంజయ్యమార్గం మధ్యలో అడ్డగించిన తాను తెచ్చుకున్న కత్తితో దాడి చేసి అక్కడ నుండి పరారు అయ్యాడు. గాయాలతో రక్తపు మడుగులో ఉన్న మల్లయ్యను స్థానికులు గమనించి చికిత్స నిమిత్తము 108అంబులెన్స్ ద్వారా కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు సమాచారం. మల్లయ్య పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకొని ఇరువురికి ఏమైనా పాత కక్షలు ఉన్నాయా? లేదా మరి ఏమైనా కారణం ఉందా? అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. నిందితుడు పరారీలో ఉన్నట్లు మల్యాల ఎస్సై నరేష్ కుమార్ తెలిపారు.

# చైర్మన్,అడిషనల్ కలెక్టర్ సుడా అధికారులతో సమీక్షా సమావేశం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



సుడా కార్యాలయంలో చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, సుడా వైస్ చైర్మన్ అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ సోమవారం సిబ్బంది, అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.సుడా పరిధిలోని ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా చూడాలని అక్రమ లేఅవుట్ ల విషయంలో ఉదాసీనత పనికిరాదని సుడా కు రెవెన్యూ పెంచాలని ఎల్ఆర్ఎస్ అప్లికేషన్ లు పరిశీలించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.

# అవినీతిపై జరిగిన సమీక్ష సమావేశాన్ని మేయర్ జీర్ణించుకోలేకపోతున్నారు

## - డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి

**20 సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ లో జరుగుతున్న అవినీతిపై ఇటీవల జిల్లాకు చెందిన రాష్ట్ర బీసీ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సమీక్ష సమావేశం ఏర్పాటు చేయదాన్ని నగర మేయర్ సునీల్ రావు జీర్ణించుకోలేకపోతున్నారని డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి దుయ్యబట్టారు. కరీంనగర్ పట్టణంలోని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి మాట్లాడుతూ గత టిఆర్ఎస్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నామని చెప్పుకున్న తీగల వంతనలో నాణ్యత రూపాలు స్పష్టంగా కనబడుతున్న సునీల్ రావు ఎందుకు మెదపడం లేదు అని ప్రశ్నించారు.గతంలో ఎన్నోసార్లు కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ ని విమర్శించి నిన్న పాలకవర్గ సభ్యులతో కలిసి ప్రత్యేకంగా



ప్రత్యేకంగా కలిసిన మేయర్ సునీల్ రావు జిల్లాకు చెందిన మంత్రి పొన్నం ప్రభాకర్ ని కలవడంలో మర్యాద పాటించకపోవడం శోచనీయం అని అన్నారు.కరీంనగర్ అభివృద్ధి పనుల్లో పారదర్శకత పాటించి ఉంటే వాస్తవాలు ప్రజలకు చెప్పడానికి బహిరంగ చర్చకు రావాలి. కొంతమంది బిఆర్ఎస్ కార్పొరేటర్లను సునీల్ రావు బిజెపిలోకి పంపించింది వాస్తవం కాదా..?స్మార్ట్ సిటీ అభివృద్ధి విషయంలో జరిగిన అవినీతిపై మీ పార్టీకి చెందిన మాజీ మేయర్ రవీందర్ సింగ్ కు ప్రస్తుత సునీల్ రావుకు మధ్య అంతర్యుద్ధం జరిగినది వాస్తవం కాదా. పుట్టకో పార్టీ మారే సునీల్ రావు ది రాజకీయ విలువలకు కట్టుబడి ఒకే పార్టీలో కొనసాగుతున్న పొన్నం ప్రభాకర్ ని విమర్శించే స్థాయి కాదు అని అన్నారు.కాంగ్రెస్ పార్టీ ద్వారా రాజకీయ జీవితంలో ఈ స్థాయికి ఎదిగిన సునీల్ రావు నేడు కాంగ్రెస్ పార్టీ పై అనుచిత వ్యాఖ్యలు చేయడం తన దిగజారుడు రాజకీయాలకు నిదర్శనం. నిరంతరం ప్రజల మధ్య ఉంటూ ప్రజా సమస్యలు తెలుసుకుంటూ గడిచిన ఏడు నెలల్లోనే ప్రజలకు దగ్గరైన నాయకుడు పొన్నం ప్రభాకర్ అని పేర్కొన్నారు. బిజెపికి అమ్ముడుపోయి పొన్నం ప్రభాకర్ పై నిరాధార ఆరోపణలు చేస్తే ప్రజాక్షేత్రంలో నీకు దేహశుద్ధి తప్పదని పద్మాకర్ రెడ్డి హెచ్చరించారు.



## నిబంధనలను ఉల్లంఘిస్తున్న ఆసుపత్రులపై చర్యల కోసం ఫిర్యాదు

**సూర్య, హుజురాబాద్**

హుజురాబాద్ డివిజన్ లో లింగ నిర్ధారణ చేసి అబార్షన్లకు పాల్పడుతున్న హాస్పిటల్స్ పై చర్యలు తీసుకోవాలని కోరుతూ సోమవారం ప్రజావాణిలో యువజన కాంగ్రెస్ నాయకులు టేకుల శ్రావణ్ అడిషనల్ కలెక్టర్ ప్రపుల్ల దేశాయికి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హుజురాబాద్, జమ్మికుంట పట్టణాలలో ప్రైవేట్ ఆసుపత్రులు నిబంధనలకు విరుద్ధంగా లింగ నిర్ధారణ చేసి యదేచ్ఛగా భృణ హత్యలకు పాల్పడుతున్న ఆసుపత్రులపై చర్యలు తీసుకుని భృణ హత్యలకు సహకరిస్తున్న వైద్యులను గుర్తించి వారి గుర్తింపును రద్దుచేసి క్రిమినల్ కేసులు నమోదు చేయాలని కోరారు. మెడికల్ మాఫియా హుజురాబాద్, జమ్మికుంటలలో అతిగా వ్యాపించిందని, దానిపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకులు పర్లపల్లి నాగరాజు, ఇప్పలపల్లి చంద్రశేఖర్, కమటం సందీప్ పాల్గొన్నారు.



## విద్యార్థులు నైపుణ్యాలను పెంపొందించుకోవాలి

**సూర్య, హుజురాబాద్**

విద్యార్థులు చదువుకుంటున్న సమయంలో విద్యతో పాటు విద్యా నైపుణ్యాలను పెంచుకోవాలని జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ నిర్మల అన్నారు. సోమవారం హుజురాబాద్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఈశ్వరయ బ్రహ్మకుమారీల ఆధ్వర్యంలో ప్రపంచ యువజన నైపుణ్యాల దినోత్సవం పురస్కరించుకొని కళాశాల విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బ్రహ్మకుమారి కల్పన మాట్లాడుతూ నేటి యువత రేపటి భావిభారత పౌరులని, వారు అన్ని రంగాల్లో తమ నైపుణ్యాలను పెంచుకోవాలని కోరారు. నైపుణ్యం కలిగిన యువత ఉంటే దేశం బాగుపడుతుందని ఆమె అన్నారు. చదువుతో పాటు యువకులు మన దేశ సంస్కృతి, సాంప్రదాయాలను అలవర్చుకోవాలని, వినయ విధేయతలతో పాటు భక్తి గౌరవం, దేశభక్తి లాంటి అన్ని అలవాట్లను కలిగి ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మకుమారీలు, శివరాత్రి ఈశ్వరయ్య, గుంటి రవీందర్, వాణి, కోటోజు జ్యోతి రాణి, లెక్చరర్లు తులసీదాస్, పున్నం చందర్, సుగుణ వాసుదేవరావు తదితరులు పాల్గొన్నారు.

## ఎండి మునీర్ కు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే రమణారావు

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి మునీర్ జన్మదిన సందర్భంగా పెద్దపెల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు శాలువాతో సన్మానం చేసి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. మునీర్ భవిష్యత్తులో మంచి స్థానంలో ఉండాలని ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఎమ్మెల్యే విజయరమణారావు ఆకాంక్షించారు.

## పలు కుటుంబాలకు ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి పరామర్శ

**సూర్య, హుజురాబాద్ రూరల్**



ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన హుజురాబాద్ మండలం పెద్దపాపయ్యపల్లి గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ శిరీష మామయ్య రాజారెడ్డి కుటుంబాన్ని సోమవారం హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పరామర్శించి ఈ సందర్భంగా ఆ కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో టూరిజం కార్పొరేషన్ మాజీ చైర్మన్ గెల్లు శ్రీనివాస్ యాదవ్, ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, బక్కారెడ్డి, సురేందర్ రెడ్డి ఉన్నారు.

## ఘనంగా కాశెట్టి కుమార్ జన్మదిన వేడుకలు

**సూర్య, హుజురాబాద్**



సామాజిక కార్యకర్త, కౌ ఫౌండేషన్ చైర్మన్, బిజెపి సీనియర్ నాయకుడు కాశెట్టి కుమార్ జన్మదిన వేడుకలు సోమవారం హుజురాబాద్ పట్టణంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా అంబేద్కర్ చౌరస్తా లో పలు రకాల మొక్కలు నాటి, ట్రీ గార్డులు ఏర్పాటు చేశారు. అనంతరం బాటసారులకు, ఆటో డ్రైవర్లకు, హుజురాబాద్ ఏరియా ఆసుపత్రిలో గర్భిణీలు, బాలింతలకు, రోగులకు పండ్లు పంపిణీ చేశారు. సామాజిక కార్యకర్త కాశెట్టి కుమార్ నిండు నూరేళ్లు జీవించాలని, ఆయన మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని పలువురు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్త నలుబాల వేణుగోపాల్ పాల్గొన్నారు.

## మల్యాల లో వైద్య శిబిరం

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ మండలం మల్యాల గ్రామంలో సోమవారం వైద్య శిబిరం నిర్వ హించారు. ఈ సందర్భంగా గ్రామస్తులకు పరీ క్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. పలు వురి రక్త నమూనాలు సేకరించి ల్యాబ్ కు పంపారు. వర్షాకాలం సీజనల్ వ్యాధుల పట్ల ప్రజల అప్రమత్తంగా ఉండాలని, కాచి చల్లార్చిన నీటిని తీసుకోవాలని, తమ చుట్టూ పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రామ్మోహన చారి, ఎంపీ ఓ సుదాటి గోవర్ధన్, డాక్టర్ మహేందర్, కార్యదర్శి పుల్లూరి నాగరాజు, వైద్య సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశావర్కార్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ముజ్జు ఆకస్మిక మరణం బాధాకరం

### -పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ

**సూర్య-పెద్దపల్లి టౌన్**



పెద్దపల్లి జిల్లా కేంద్రానికి చెందిన కేకే చికెన్ సెంటర్ యజమాని అజీజుల్ రహమాన్ ముజ్జు ఆకస్మిక మరణం బాధాకరమని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ అన్నారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలో చాలా కాలంగా చికెన్ సెంటర్ నిర్వహిస్తున్న ముజ్జు సోమవారం గుండెపోటుతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఎంపీ వంశీ, పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావుతో కలిసి ముజ్జు ఇంటికి చేరుకొని మృతుడి పార్థివ దేహానికి నివాళులు అర్పించారు. ముజ్జు మృతి తీరని లోటని ఇరువురు నేతలు పేర్కొన్నారు. ముజ్జు కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారి వెంట కాంగ్రెస్ నాయకులు సారయ్య గౌడ్, మస్రత్ తదితరులు ఉన్నారు.

## ఘనంగా మాజీ ఎంపీపీ సారయ్య గౌడ్ జన్మదిన వేడుకలు.

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ కాంగ్రెస్ నాయకులు,మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ జన్మదిన వేడుకలను పార్టీ కార్యకర్తలు కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ లు కట్ చేసి సీట్లు పంచిపెట్టారు. టపాసులు పేర్చి సంబరాలు జరుపుకున్నారు, పలువురు బొకెలు అందించి శాలువాలతో ఘనంగా సన్మానించారు. సారయ్య గౌడ్ జన్మదిన వేడుకలో వందలాదిమంది కార్యకర్తలు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి కష్టసుఖాల్లో పాలుపంచుకుంటూ సహాయ సహకారాలు అందిస్తున్న సారయ్య గౌడ్ ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆ భగవంతున్ని ప్రార్థిస్తున్నట్లు పేర్కొన్నారు. మండల అభివృద్ధి కోసం పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు సహకారముతో ముందుకు నడుస్తూ రాబోయే రోజుల్లో మండల పదవిని అధిరోహించి ఈ ప్రాంతాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. గతంలో సారయ్య గౌడ్ ఎంపీటీసీగా,జెడ్పిటిసిగా, ఎంపీపీగా మండల అభివృద్ధికి ఎనలేని కృషి చేశారని కొనియాడారు. మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకొని నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో విరాట్ జిల్లాలని ఆ భగవంతున్ని కోరుకుంటూ శుభాకాంక్షలు తెలిపారు. ఘనంగా తన జన్మదిన వేడుకలను ఏర్పాటు చేసిన కార్యకర్తలకు, శ్రేయోభిలాషులకు, అభిమానులకు సారయ్య గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి లంక సదయ్య, నాయకులు గాజనవేన సదయ్య, బంగారు రమేష్, రావి సదానందం, పోచాల సదానందం, మాదాసు సతీష్, అటికం శంకర్ గౌడ్, పొట్యాలమొండయ్య, మంద వెంకన్న, ఆకుల చిరంజీవి, దాసరి నరేందర్, మొగిలి సదానందం, అరే వెల్లి రమేష్, నేదురు రమేష్, తాండ్ర సురేష్,ముస్కు మధుకర్, చీర ఓదెలు, రానవెన రవి, కాల్వ వేమారెడ్డి, గోలి సుధాకర్, ఏనగంటి రవి, శివరామకృష్ణ, రానవేన క్రాంతి, గోపగోని శ్రీకాంత్, మోహన్ రెడ్డి, శ్యామ్, రహీం ,మొగిలి, శ్రీశైలం, నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

## అర్బన్ బ్యాంకు పాలకవర్గ సమావేశము

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



అర్బన్ బ్యాంకు పాలకవర్గ సమావేశము కరీంనగర్ జిల్లా అడిషనల్ కలెక్టర్ / పి.ఐ.సి చైర్మన్ కె. లక్ష్మీ కిరణ్ అధ్యక్షతన సోమవారం సమావేశమైనారు.ఇందులో ఎజెండా అంశములు చర్చించి తగు నిర్ణయాలు తీసుకోవటం జరిగినది. బ్యాంకు అభివృద్ధి కొరకు ఎల్లవేళలా కృషి చేస్తున్నామని తెలిపినారు. ఇంటి మార్టిగేజ్ పై ఇచ్చే రుణ పరిమితిపెంచుటకై ఆమోదించియున్నారు. మధురనగర్, గంగాధర్ బ్రాంచ్ పనులు వెంటనే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించినారు. ఇట్టి సమావేశములో పి. ఐ. సి సభ్యుడు గడ్డం విలాస్ రెడ్డి మాట్లాడుతూ రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ప్రోద్బలముతో, ఆశీస్సులతో బ్యాంకు అభివృద్ధి కి మా కమిటీ కృషి చేస్తుందని తెలిపినారు. ఇట్టి సమావేశములో జిల్లా సహకార అధికారి రామానుజ చార్యులు, పి. ఐ.సి సభ్యులు గడ్డం విలాస్ రెడ్డి, మడుపు మోహన్, ముక్క భాస్కర్, బీరం ఆంజనేయులు, రేగొండ సందీప్, మూల లక్ష్మి రవీందర్ రెడ్డి, ఎ. విద్యాసాగర్,ఇ. లక్ష్మన్ రాజు, యం. డి సమియుద్దీన్, మంగి రవీందర్, జి. అంజయ్య, యస్. కిషన్ రెడ్డి, బ్యాంక్ సి. ఇ. ఓ నునగొండ శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ఘనంగా సారయ్య గౌడ్ జన్మదిన వేడుకలు.

**సూర్య-పెద్దపల్లి టౌన్**

కాల్వశ్రీరాంపూర్ మాజీ ఎంపీపీ, మాజీ జడ్పిటిసి గోపగాని సారయ్య గౌడ్ జన్మదిన వేడుకలు సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు పడాల కొమురయ్య గౌడ్ ఆధ్వర్యంలో పెద్దపల్లి బస్టాండ్ అంబేద్కర్ విగ్రహం వద్ద సోమవారం ఘనంగా నిర్వహించారు. సారయ్య గౌడ్ కేక్ కట్ చేశారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. పలువురు సారయ్య గౌడ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో సర్వాయి పాపన్న గీత కార్మిక వ్యవస్థాపక అధ్యక్షులు సింగం సత్తయ్య గౌడ్, కోల లక్ష్మన్ గౌడ్, గోపా జిల్లా అధ్యక్షులు బాలసాని వెంకటేశం గౌడ్, అబ్బయ్య గౌడ్, బాలసాని సతీష్ గౌడ్, మెడగోని శ్రీనివాస్ గౌడ్, దాసరి స్వామి గౌడ్, అడ్డగుంట శ్రీనివాస్, ఖలీం, గండు సంజీవ్, కీర్తి రాజయ్య, కడార్ల శ్రీనివాస్, ఆరగొండ రాజ్ కుమార్, పరమేశ్వర్, మంథని రఘు, బైరి రవి, పడాల బాపన్న గౌడ్, తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వం మారితే తప్ప ..ప్రజల సమస్యలు గుర్తొచ్చాయా

## -బిఆర్ఎస్ కౌన్సిలర్లపై కాంగ్రెస్ నాయకుల ఆగ్రహం

**సూర్య, రాయికల్**



గత బిఆర్ఎస్ పాలనలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేసి,ఏడేండ్లు గడిచిన పట్టించుకోని బిఆర్ఎస్ నాయకులు అధికారం కోల్పోయాక ప్రజల సమస్యలు గుర్తుకు వస్తున్నాయని కాంగ్రెస్ మున్సిపల్ కౌన్సిలర్ మ్యాకల అనురాధ ప్రశ్నించారు.బిఆర్ఎస్ నాయకులు ఎమ్మెల్సీ పై చేసిన నిందారోపణలను ఖండిస్తూ కాంగ్రెస్ నాయకులు రాయికల్ ప్రెస్ క్లబ్ కార్యాలయంలో పాత్రికేయుల సమావేశాన్ని సోమవారం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలోని రాయికల్ పట్టణంలో పాటు, మండలంలోని అన్ని గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్లను నిర్మించి లబ్ధిదారులకు అందించామని గుర్తు చేశారు.గత టిఆర్ఎస్ ప్రభుత్వంలో 22ఫిబ్రవరి 2016 సంవత్సరంలో రాయికల్ పట్టణంలో 60 మంది లబ్ధిదారులను ఎంపిక చేసి,16 జూన్ 2017లో డబుల్ బెడ్ రూం ఇంటి నిర్మాణం కోసం అప్పటి నిజామాబాద్ ఎంపీ కల్వకుంట్ల కవిత,ఎమ్మెల్యే జీవన్ రెడ్డి తో కలిసి డబుల్ బెడ్ రూం ఇంటి నిర్మాణానికి శంకుస్థాపన చేశారని గుర్తు చేశారు. 2023 సంవత్సరం వరకు ఉన్న టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉండి,ఏడేండ్ల పాలనలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించక పోవడం అభివృద్ధిపై చిత్తశుద్ధి లేదన దానికి నిదర్శనం అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 6 నెలలు గడుస్తుందని, అధికారంలో ఉండగా ప్రశ్నించని కౌన్సిలర్లు, టిఆర్ఎస్ ప్రభుత్వం కనుమరుగయ్యాక ఉనికి కాపాడుకోవడం కోసం ప్రజల పట్ల కపట ప్రేమ ప్రదర్శిస్తున్నారని విమర్శించారు.కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రాయికల్ పట్టణ ప్రజలకు శుద్ధ జలం అందించేందుకు10 కోట్ల నిర్మాణంతో చేపట్టిన ఫిల్టర్ బెడ్ ను నిర్వీర్యం చేసి,ప్రజలకు శుద్ధ జలం రాకుండా చేశారన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టగానే ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి చొరవతో నిరుపయోగం ఉన్న ఫిల్టర్ బెడ్ ను పునః ప్రారంభించేందుకు రూపాయలు 4 కోట్ల నిధులను కేటాయించారని గుర్తు చేశారు. మున్సిపల్ పాలకవర్గం ఏర్పడి నాలుగున్నర సంవత్సరాలు గడిచిందని రాయికల్ పట్టణంలోని వైకుంఠ ధామంలో విద్యుత్ లైట్లు లేక కారు చీకట్ల నడుమ అంత్యక్రియలు చేసిన,సౌకర్యాలు కల్పించకపోతే ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా నిధులు మంజూరు చేసి హైమాస్ లైట్లు ను ఏర్పాటు చేశామన్నారు.నియోజకవర్గ పునర్విభజన అంశంకు సమయం ఉందనీ, నియోజకవర్గం మారినా ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ఎప్పుడు రాయికల్ ప్రజల అభివృద్ధిని ఆకాంక్షిస్తారని అన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు మ్యాకల రమేష్,జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కొయ్యడి మహిపాల్ రెడ్డి, నాయకులు ఎద్దండి దివాకర్ రెడ్డి,బాపురపు నర్సయ్య,బత్తిని చిన్న భూమయ్య,పొన్నం శ్రీకాంత్ గౌడ్,మొబిన్,షాకీర్, రాజేష్,సంతోష్,శివ కుమార్ పాల్గొన్నారు.

## పాఠశాలకు టీవీ అందజేసిన చంద్రమోహన్ దంపతులు

**సూర్య- కోరుట్ల**



కోరట్ల లయన్స్ క్లబ్ సభ్యులు , మాజీ అధ్యక్షులు అయిన లయన్ వనపర్తి చంద్ర మోహన్ – లయన్ రమ్య దంపతుల కుమారుడు చిరంజీవి శ్రీరాగ్ వనపర్తి జన్మదినం సందర్భంగా కోరుట్ల పట్టణం లోని శ్రీ సరస్వతీ శిశు మందిరం పాఠశాలలో స్కూలు పిల్లల అవసరము (ఆన్లైన్ క్లాసులు) నిమిత్తం ఆండ్రాయిడ్ టీవీ 32 " సుమారు 10 వేల రూపాయలు విలువ గలది సోమవారం పాఠశాల నిర్వాహ కులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ నీలిశ్రీనివాస్,గద్దెనరేంద్ర ,అనిల్, లింగారెడ్డి, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## జ్వరంతో బాధపడుతూ వ్యక్తి మృతి

### -ఇంజక్షన్ వికటించడం వల్లనే అని ఆరోపణలు

**సూర్య జగిత్యాల**

జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండలం కొనాపూర్ కు చెందిన తిరుకోవెల శ్రీనివాస్ (50) జ్వరంతో బాధపడుతూ సోమవారం మృతి చెందాడు. అయితే సమీప గ్రామానికి చెందిన ఓ ఆర్ ఎం పి ఇంజక్షన్ వేయడం వల్లనే శ్రీనివాస్ మృతి చెందాడని స్థానికంగా ఆరోపణలు వినిపిస్తున్నాయి. కాగా కుటుంబ పెద్ద ఆకస్మిక మృతి పట్ల ఆతనిపై ఆదారపడ్డ కుటుంబం రోడ్డున పడే పరిస్థితి నెలకొందని గ్రామస్థులు విచారం వ్యక్తం చేశారు. అయితే శ్రీనివాస్ మృతితో గ్రామంలో విషాద చాయలు అలుముకున్నాయి.

## భూమా రెడ్డికి మాజీ ఎమ్మెల్యే నివాళి

**సూర్య మెట్‌పల్లి**



మెట్‌పల్లి మాజీ మండల పరిషత్ చైర్ పర్సన్ ఏనుగు భులక్ష్మి తండ్రి (బుచ్చిరెడ్డి మామ) కొప్పేల భూమరెడ్డి మరణించగా మండలంలోని వెంపేట గ్రామంలో భూమారెడ్డి మృత దేహాన్ని కోరుట్ల మాజీ ఎమ్మెల్యే, జగిత్యాల జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు సందర్శించి నివాళులర్పించారు. అనంతరం భూమా రెడ్డి కుటుంబ సభ్యులను ఆయన పరామర్శించి ఓదార్చారు ఆయన వెంట పిప్పర శేఖర్ తదితర నాయకులు ఉన్నారు.

## భూమా రెడ్డికి జువ్వాడి నివాళి...



మెట్‌పల్లి మాజీ మండల పరిషత్ చైర్ పర్సన్ ఏనుగు భులక్ష్మి తండ్రి కొప్పేల భూమరెడ్డి మరణించగా మండలంలోని వెంపేట గ్రామంలో భూమారెడ్డి మృత దేహాన్ని కాంగ్రెస్ నాయకులు జువ్వాడి కృష్ణ రావు సందర్శించి నివాళులర్పించారు. అనంతరం భూమా రెడ్డి కుటుంబ సభ్యులను ఆయన పరామర్శించారు. ఆయన వెంట అల్లూరి మహేందర్ రెడ్డి, జెట్టి లింగం, మామిడి నారాయణ రెడ్డి, గోరుమంతుల ప్రవీణ్, రాజా రెడ్డి లు ఉన్నారు.

## అడ్లూరి చొరవతో కొస్నూర్ పల్లెకు ఆర్టీసి బస్

**సూర్య ధర్మపురి:**



మండలంలోని మగ్గిడి మోడల్ స్కూల్ లో చదువుతున్న కొస్నూర్ పల్లెకు చెందిన విద్యార్థులు స్కూల్ కి వెళ్ళడానికి బస్సు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని గ్రామస్థులు ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించిన లక్ష్మణ్ కుమార్ జగిత్యాల ఆర్టీసీ డిఎంతో మాట్లాడి కోసునూర్ పల్లె నుండి మగ్గిడి పాఠశాలకు వెళ్లేందుకు విద్యార్థులకు బస్సు సౌకర్యం కల్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, గ్రామస్థులు లక్ష్మణ్ కుమార్ కు తమ ధన్యవాదాలు తెలియజేశారు.

## పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

### - 55 సం. తర్వాత కలయిక - అంతా 70 సంవత్సరాల పై వారే

**సూర్య ధర్మపురి:**



మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ధర్మపురిలో 1969 బ్యాచ్ లో హెచ్ఎస్సీ చదివిన పూర్వ విద్యార్థులు ధర్మపురిలో కలుసుకుని తమ తమ జ్ఞాపకాలను పంచుకున్నారు. 55 సంవత్సరాల క్రితం చదువుకున్న వీరందరూ 70 సంవత్సరాల పైవారే. సంస్కృతాంధ్ర తెలుగు కళాశాల మాజీ ప్రిన్సిపాల్ డాక్టర్ సంగనబట్ల నరసయ్య ఆధ్వర్యంలో సమావేశమయ్యారు. ముందుగా తమను వీడిపోయిన విద్యార్థులను, మరణించిన అధ్యాపకులను స్మరించుకొని శ్రద్ధాంజలి ఘటించారు. వారున్న ప్రస్తుత పరిస్థితులతో పాటు చిన్ననాటి జ్ఞాపకాలను ముచ్చటించుకున్నారు. చైతన్య భారతి పాఠశాల సంస్థాపకుడైన సంగనబట్ల రామకృష్ణయ్య విశిష్ట అతిథిగా హాజరయ్యారు. కార్యక్రమానంతరం తమ గురువు ఇందారపు నరసింగరావు ఇంటికి వెళ్లి వారిని సన్మానించి వారి ఆశీస్సులు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో 1969 బ్యాచ్ హెచ్ఎస్సి పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## బీసీ సంక్షేమ సంఘం భవన నిర్మాణంకై ఆదికి వినతి

**సూర్య మేడిపల్లి**



మండలంలోని కట్ల కుంట గ్రామంలో బీ సీ సంక్షేమ సంఘం స్థలం,భవన నిర్మాణం కోరుతూ సోమవారం రోజు ఫాజుల్ నగర్ డ్యాం సందర్శన సందర్భంగా వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా బీ సీ సంక్షేమ సంఘం కు అన్ని వేళలా సహాయ సహకారాలు అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో బీ సీ సంక్షేమ సంఘం కట్ల కుంట గ్రామ ప్రెసిడెంట్ బెజ్జారపు ఆంజనేయులు,కార్యవర్గ సభ్యులు భక్కషెట్టి రాజారెడ్డి,పెడిమల్ల పెద్ద రాజన్న,మేడిపల్లి మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీపతి దామోదర్ లు పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక ట్రాక్టర్లు పట్టించినందుకు యజమానుల నుండి బెదిరింపులు

**సూర్య కోరుట్ల రూరల్**

కోరుట్ల మండలం నాగులపేట గ్రామంలో అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్లను గ్రామస్తులు పట్టించినందుకు ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ యజమానులు వారిని చంపుతామని బెదిరిస్తున్నారని సోమవారం జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ సమయపాలన లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్నడంతో అతివేగంగా నడుపుతున్న ట్రాక్టర్ డ్రైవర్లకు ఎలాంటి డ్రైవింగ్ లైసెన్సులు లేవని వారు ఆరోపించారు. రాత్రి వేళల్లో అక్రమంగా ఇసుక తరలించడంలో ట్రాక్టర్ల చప్పుడుకు గ్రామంలో నిద్ర లేకుండా పోతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ట్రాక్టర్లను ఆపి అడిగితే మరుసటి రోజు ట్రాక్టర్ల యజమానులు గుంపులుగా వచ్చి చంపేస్తామని బెదిరిస్తున్నారని వినతి పత్రంలో తెలిపాయినట్టు వారు అన్నారు. అక్రమంగా తరలిస్తున్న ఇసుక యజమానులతో ప్రాణా హాని ఉందని వారు తెలిపారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ స్పందించి నాగుల పేటలో జరుగుతున్న అక్రమ ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ యజమాలతో చర్చించి సమస్యను పరిష్కరించాలని వారు వినతి పత్రం లో కలెక్టర్ ను కోరినట్లు వారు తెలిపారు. పి. నాగరాజు, బి. శ్యామ్, భార్గవ్, కాయ్యుమ్, శివ, గంగారెడ్డి, రాకేష్, కిషోర్, రాజు, జీవన్ రెడ్డి, భాస్కర్ రెడ్డి లతో గ్రామస్టులు పాల్గిన్నారు.

## బూత్ స్థాయి కార్యకర్తకు అండగా ఎంపీ ధర్మపురి అరవింద్

**సూర్య కోరుట్ల టౌన్.**



కోరుట్ల పట్టణ బీజేపీ బూత్ కార్యకర్త కుటుంబానికి లక్ష రూపాయల ఆర్థిక సహాయం చేసి అండగా నిలిచిన ఎంపీ ధర్మపురి అరవింద్ సోమవారం ఇందూరు ఎంపీ కార్యాలయంలో కొన్ని రోజుల క్రితం అనారోగ్యంతో బాధపడుతు మృతి చెందిన 29వ వార్డు 181 బూత్ కార్యకర్త అయిన గరిగే సురేష్ కుటుంబానికి ఇందూరు పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్ మృతుని భార్య గరిగే రేఖ కు లక్ష రూపాయలు ఆర్థిక సహాయం అందజేసి తన దయగల మానవతా హృదయాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో సురేష్ భార్య గరిగే రేఖ మాట్లాడుతూ తన కుటుంబానికి సహాయాన్ని అందించిన ఎంపీ ధర్మపురి అరవింద్ కి కృతజ్ఞతలు తెలిపారు. ఇందుకు సహకరించిన బీజేపీ 29 వ వార్డు ఇంచార్జ్ తోట రాజేశం,బీజేపీ కోరుట్ల పట్టణ అధ్యక్షులు బింగి వెంకటేష్ కు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు బింగి వెంకటేష్,పట్టణ ఉపాధ్యక్షుడు, ఎర్ర రాజేందర్,181బూత్ అధ్యక్షుడు తోట రాజేశం, , కార్యకర్తలు పాల్గొన్నారు.

## అన్వేష్ రెడ్డికి సుజీత్ రావు శుభాకాంక్షలు

**సూర్య మల్లాపూర్**



తెలంగాణ రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ గా సుంకెట అన్వేష్ రెడ్డి ప్రమాణ స్వీకారం సందర్భంగా టీపీసీసీ డెలిగేట్ మండలంలోని మొగిలిపేట్ గ్రామానికి చెందిన కల్వకుంట్ల సుజీత్ హైదరాబాదుల్ సోమవారం అన్వేష్ రెడ్డిని కలిసి పుష్పం గుచ్ఛం అందజేసి హార్థిక శుభాకాంక్షలు తెలియజేశారు. వీరి వెంట కాంగ్రెస్ సీనియర్ నాయకులు వాకిటి సత్యం రెడ్డి, కూన గోవర్ధన్, టీపీసీసీ ఫిషర్మెన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రుత్త నారాయణ, మల్లాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్ముల చిన్నారెడ్డి, మిట్టపెల్లి మహేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పీర్ల పండగ ముగింపు ఉత్సవాలు

**సూర్య, రాయికల్**



రాయికల్ మండలంలోని ధావన్ పల్లి గ్రామంలో పీర్ల పండగ ఘనంగా నిర్వహించారు.తరతరాల నుంచి ఆనవాయితీగా గ్రామంలో పీర్ల పండుగను ఘనంగా జరుపుకుంటున్నారు.పీర్ల పండుగ ముగింపు రోజు ఉమ్మడి కరీంనగర్ జిల్లా అదిలాబాద్ చుట్టుపక్కల జిల్లాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చి మొక్కులు తీర్చుకున్నారు.గ్రామం మొత్తం హిందువులే అయినా అందరూ కలిసికట్టుగా పీర్ల పండుగ జరుపుకోవడం వీరి ప్రత్యేకత.ఈ కార్యక్రమంలో గ్రామ తాజా మాజీ సర్పంచ్,ఉప సర్పంచ్,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## అమ్మ మాట అంగన్వాడి బాట

**సూర్య ఇబ్రహీంపట్నం**



మండలంలోని డబ్బా గ్రామంలో సోమవారం అమ్మ మాట బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలోని వీధుల్లో తిరుగుతూ అంగన్వాడి పాఠశాలలో పిల్లల్ని చేర్పించాలని నినాదాలు చేస్తూ అవగాహన కల్పించారు . ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు తనుగుల రమేష్ ఉపాధ్యాయులు మండలోజు అశోక్, సత్యనారాయణ, రాజేష్, శ్రీలత, శంకర్ అంగన్వాడి ఉపాధ్యాయురాలు సుందరగిరి గంగామణి సంజీవరాణి , శ్యామల తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**సూర్య- కోరుట్ల**

వర్ని మండల కేంద్రంలో ఆదివారం 2001-2022 విద్యా సంవత్సరం కు చెందిన పదో తరగతి విద్యార్థులు ఘనంగా ఆత్మీయ సమ్మేళనం మండల కేంద్రంలోని వివిఎంఆర్ ఫంక్షన్ హాల్లో ఘనంగా నిర్వహించారు. వడ్డేపల్లి జడ్పీహెచ్ఎస్ బాలుర ఉన్నత పాఠశాలలో విద్యను అభ్యసించి నందుకు ఈ కార్యక్రమాన్ని ఆట ఆసంగ నిర్వహించారు ఈ సందర్భంగా తాము చదువుకున్న రోజుల చిన్ననాటి, ప్రస్తుత జ్ఞాపకాలు నెమరువేరుచుకున్నారు. విద్యార్థులతో మనం చదువుకున్న పాఠశాలలోనీ మధుర జ్ఞాపకాలు గుర్తు చేసుకుని ఆనందం వ్యక్తం చేశారు అనంతరం ఆటపాటలతో నృత్యాలు చేసి సరదాగా ఉత్సాహంగా గడపారు ముఖ్య అతిథులు తమకు విద్యతో పాటు క్రమశిక్షణ అలవర్చిన గురువులను ఘనంగా సన్మానించారు తమ గురువుల విద్యతో 53 మంది విద్యార్థులలో ఎంతోమంది ప్రభుత్వ ఉద్యోగులుగా, న్యాయవాదులుగా, జర్నలిస్టులుగా వ్యాపార రంగంలో స్థిరపడి భవిష్యత్తుకు బాటలు వేసుకున్నామని పూర్వ విద్యార్థులు తమ అనుభవాలను గురువులతో పంచుకున్నారు. తల్లిదండ్రుల తర్వాత అంతటి స్థానాన్ని కలిగించిన ఘనత తమ గురువులకే దక్కుతుందని హర్షం వ్యక్తం చేశారు. తమపై ఆధారపడి విద్య



నేర్చుకుని ఉన్నత రంగాలలో స్థిరపడ్డ విద్యార్థులను గురువులు ప్రశంసించారు. విద్య నేర్పిన గురువులు విజయనందన్ రావు, సత్యనారాయణ, అంజయ్య, రుక్మిణి దేవి, గోపాల్, పిఈటి వెంకటేశ్వరరావు లకు పాదాభివందనం చేసి గ్రూప్ ఫోటో దిగారు. ఈ కార్యక్రమం పూర్వ విద్యార్థి బానోత్ రమేష్ న్యాయవాది చిన్ననాటి మిత్రులందరికీ ఒక వేదికపై చేర్చడానికి 24 సంవత్సరాలుగా ఎక్కడెక్కడో స్థిరపడిన మిత్రులను అందరి ఫోన్ నెంబర్లు తెలుసుకొని ఒక గ్రూపుగా ఏర్పాటు చేసి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళానికి ఎంతగానో కృషి చేశారు పూర్వ విద్యార్థులు అందరూ కలిసి బానోతు రమేష్ నీ అభినందిస్తూ సన్మానించడం జరిగింది ఒకే చోట చేరి ఆత్మీయ పలకరింపు ఆలింగాల నడుమ నాటి మధురకృతులను నెమరు వేసుకున్నారు ఈ మధుర జ్ఞాపకాలు తమ సెల్ ఫోన్లలో బంధించుకున్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులలో ఇతర కారణములతో మృతి చెందిన తోటి స్నేహితులు ముగ్గురు మరణించగా తోటి స్నేహితులను గుర్తు చేసుకుంటూ రెండు నిమిషాలు మౌనం పాటించారు ఈ సందర్భంగా వారికి నివాళులర్పించారు. వారి కుటుంబాలకు ఒక్కొక్కరికి 20వేల చొప్పున ఫిక్స్ డిపాజిట్ చేసి ముగ్గురికి మొత్తం 60 వేల రూపాయలు పూర్వ విద్యార్థుల తరపున ఆర్థిక సహాయం చేసి బ్యాంకులో ఫిక్స్ డిపాజిట్ చేసి ఆదుకోవాలని నిర్ణయించుకోవడం జరిగింది. ఈ నిర్ణయాన్ని గురువులు, మృతుల కుటుంబ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ అపూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం లో పాల్గొన్న పూర్వ విద్యార్థులు బాణోత్ రమేష్ అడ్వకేట్,డి.రాజా నరెడ్ల బాలు.దడ్ల రాజు,ఎం.శ్రీనివాస్ మొబైల్,వి.భాస్కర్ ఆర్మీ,. గోపి, రిపోర్టర్ మహమ్మద్ ఆలీ, బి.గణేష్,డి.రాజు,సాధక్, షౌకత్ అలీ,సంజు, .సంజు గౌడ్,.భీమా,గౌస్ పాషా,నవీన్,గంగారాం వసియోద్దీన్, బజనారాయణ, శ్రీ హరి,సతీష్, రాజశేఖర్,.శ్రీకాంత్,గుజ్జ సాయిలు,రవీందర్,డి.రామకృష్ణ,బి.సాయిలు,బి.రామకృష్ణ,మొగులయ్య, బి.గోపి,జయంత్,పి.రాజు,శ్రీను పీటీ,కృష్ణమూర్తి, డి.ఓంకార్ బి.శ్రీనివాస్,రాములు,టి. సాయిలు, వాసు,మార్ని రాజేష్,.రాజు తదితరులు అందరూ పాల్గొన్నారు.

## గల్ఫ్ సంక్షేమ బడ్జెట్ కోసం మంత్రికి వినతి

**సూర్య మేడిపల్లి**

గల్ఫ్ వలస కార్మికుల సంక్షేమం కోరుతూ బడ్జెట్ లో 500కోట్లు కేటాయించాలని గల్ఫ్ జె ఏ సి బృందం సోమవారం రోజు హైదరాబాద్ లో మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి,ఖానాపూర్ ఎమ్మెల్యే వెద్మ బొజ్జు పటేల్ లకు వేరు వేరుగా వినతిపత్రాలు సమర్పించారు.గల్ఫ్ తదితర దేశాలలోని వలసకార్మికుల సంక్షేమం కోసం గల్ఫ్ అండ్ అథర్ ఓవర్సీస్ వర్కర్స్ వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని,సమగ్ర ప్రవాస భారతీయుల విధానం ప్రవేశపెట్టాలని కోరారు.ఈ కార్యక్రమంలో బీమారం మండల కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్,రాష్ట్ర గల్ఫ్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ సింగిరెడ్డి నరేష్ రెడ్డి,గల్ఫ్ సంఘాల నాయకులు దోనికేని కృష్ణ, మంద భీంరెడ్డి,గంగుల మురలీధర్ రెడ్డి,తోట ధర్మేంద్ర,మేడిపల్లి మండల కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ ఏనుగు రమేష్ రెడ్డి లు పాల్గొన్నారు.

## బూత్ స్థాయి సభ్యుల కుటుంబాలకు అండగా అర్వింద్ ధర్మపురి ఫౌండేషన్

**-బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యురాలు శ్రావణి**

**సూర్య, రాయికల్**



భారతీయ జనతా పార్టీ బూత్ స్థాయి సభ్యులకు కుటుంబాలకు అండగా అరవింద్ ధర్మపురి ఫౌండేషన్ నిలుస్తున్నదని బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యురాలు డాక్టర్ భోగ శ్రావణి అన్నారు.జగిత్యాల నియోజకవర్గం రాయికల్ మండలం ఇటిక్యాల గ్రామం కు చెందిన బూత్ స్థాయి సభ్యులు రాజారపు శ్రీనివాస్ ఇటీవల అనారోగ్యంతో మరణించగా, వారి కుటుంబ సభ్యులకు నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ బూత్ స్థాయి సభ్యుల సంక్షేమ నిధి నుండి ఒక లక్ష రూపాయలు (1,00,000/-) చెక్కును ఇవ్వడం జరిగిందని ఆమె తెలిపారు. కాగా శ్రీనివాస్ కు భార్య స్వప్న తో పాటు ఇద్దరు కుమారులు ఉన్నారని ఈ సహాయనిది వారి కుటుంబానికి ఆర్థిక చేకూర్పుగా నిలుస్తుందని ఆమె పేర్కొన్నారు.

## వస్త్ర పరిశ్రమపై విద్యుత్ రాయితిని కొనసాగించాలి

**సూర్య సిరిసిల్ల టౌన్**



సిరిసిల్ల వస్త్ర పరిశ్రమను కుటీర పరిశ్రమగా బి ఆర్ఎస్ ప్రభుత్వము గుర్తించి కరెంటుపై సబ్సిడీ ఇవ్వడం జరిగిందని సిరిసిల్ల పాలిస్టర్ కాటన్ పవర్ లూమ్స్ సంక్షేమ సంఘం అధ్యక్షులు దాసరి వెంకటేశం ప్రధాన కార్యదర్శి వెంగళ అశోక్ అన్నారు.అదేవిధంగా సెస్ అధికారులు 10 హెచ్పీల వరకు సబ్సిడీ కొనసాగిస్తామని,ఆపై మీటర్లను తిరిగి సెస్ సంస్థకు అప్పగిస్తే సబ్సిడీ కొనసాగిస్తామని సెస్ అధికారులు తెలపడం జరిగిందన్నారు.సిరిసిల్లలోని వస్త్ర పరిశ్రమను కుటీర పరిశ్రమగా భావించి పాత బకాయిలను మూడు నెలలు తీసివేసి యధావిధిగా సెస్ అధికారులు పాత మీటర్లను ప్రారంభించాలని వారు కోరారు.

## అధికారుల నిర్లక్ష్యం వల్ల అర్హులైనప్రజలకు అందని సంక్షేమ పథకాలు

**-సిపిఐ నగరకార్యదర్శి కసిరెడ్డి సురేందర్ రెడ్డి,సహాయ కార్యదర్శి పైడిపల్లి రాజు**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఆరు నెలలు గడుస్తున్నా నేటికీ గృహజ్యోతి, 500 రూపాయల గ్యాస్ పథకం అందకపోవడం సిగ్గుచేటని వెంటనే అర్హులకు ఈ పథకాలు అందించాలని డిమాండ్ చేస్తూ సిపిఐ నగర సమితి ఆధ్వర్యంలో కరీంనగర్ నగర పాలక సంస్థ కార్యాలయం ముందు సోమవారం ధర్నా చేయడం జరిగిందని కసిరెడ్డి సురేందర్ రెడ్డి, పైడిపల్లి రాజులు తెలిపారు.ఈ సందర్భంగా లిసిపిఐ నగరకార్యదర్శికసిరెడ్డిసురేందర్ రెడ్డిలి మాట్లాడుతూ అర్హులైన చాలామంది ప్రజలకు గృహజ్యోతి,500 రూపాయల పథకం అందడం లేదని మున్సిపల్ కార్యాలయం చుట్టూ చెప్పులరిగేలా తిరిగినా గాని పట్టించుకునే నాధుడు లేకపోవడం సిగ్గుచేటు అన్నారు. రోజుల తరబడి లైన్లో నిలుచుని వారి దరఖాస్తులు ఇస్తున్నారని దరఖాస్తులను పరిశీలించి వెంటనే ఈ పథకాలు అమలు చేయాల్సిన అధికారులు ఏమాత్రం పట్టించుకోకుండా పెడచెవిన పెట్టడం పట్ల ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. వీటితోపాటు రేషన్ కార్డులు చాలామంది ప్రజలకు లేవని నేటికీ మీ సేవలో చుట్టూ తిరుగుతూ రేషన్ కార్డు దరఖాస్తును అప్లై చేసుకుందామంటే సైట్ ఓపెన్ కావడం లేదని చెప్పాడంవల్ల ప్రజలు సంక్షేమ పథకాలకు దూరమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు కిన్నెర మల్లమ్మ, కటికిరెడ్డి బుచ్చన్న యాదవ్, నగర కార్యవర్గ సభ్యులుచంచల మురళి,ఓరుసు కొమరయ్య, నాయకులు బొంతల ఎల్లయ్య, ఏ బలరాం, సిహెచ్ సురేందర్, బింగి రవి, గోటికార్ భాగ్య, అహంకార్ ఉమా, బుజ్జి గుగులోతు రాజమ్మ, శ్యామ్, గొర్రె వెంకటి, బల్ల వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## క్షుద్రపూజల కలకలం

**సూర్య రుద్రంగి**



రుద్రంగి మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో సోమవారం ఉదయం గుర్తు తెలియని వ్యకులు క్షుద్రపూజలు చేయడంతో విద్యార్థులు, గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం రుద్రంగి గ్రామశివారులోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో పసుపు, కుంకుమ, కొబ్బరికాయ, నిమ్మకాయలతో పాటు నల్ల కోడి, పిండితో చేసిన బొమ్మ దర్శనం ఇవ్వడంతో గ్రామస్తులు, పాఠశాల విద్యార్థులుభయందోళనకు గురయ్యారు. ఈ మధ్యకాలంలో రుద్రంగిలో తరచు ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయని క్షుద్రపూజలు చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.

## మొక్కల సంరక్షణ అందరి బాధ్యత

**-తహశీల్దార్ ఎం.ఏ ఖయ్యూం**

**సూర్య,రాయికల్**



తెలంగాణ వన మహోత్సవంలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యులై ఉద్యమ స్ఫూర్తితో మొక్కలు నాటి సంరక్షించడం అందరి బాధ్యత అని అల్లీపూర్ ప్రత్యేకాధికారి, స్థానిక తహశీల్దార్ ఏం.ఏ. ఖయ్యూం అన్నారు.సోమవారం రాయికల్ మండలం అల్లీపూర్ గ్రామంలోని మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాల ఆవరణంలో ఎంపీడీవో బింగి చిరంజీవితో కలిసి మొక్కలు నాటారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొక్కలు నాటడమే కాదు,వాటి సంరక్షణ బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ప్రతి ఒక్కరు తల్లిదండ్రులు,గురువులను పూజించినట్లే మొక్కలను కూడా పూజించాలని,పర్యావరణ పరిరక్షణ కొరకు పాటుపడాలన్నారు.ఆస్తులు అంతస్తులు విజ్ఞానం కన్నా ప్రకృతి గొప్పదని, వాతావరణంలో వస్తున్న మార్పులను పరిగణలోకి తీసుకొని ప్రజలు పర్యావరణ పరిరక్షణలో భాగస్వామ్యం కావాలని కోరారు.ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ అత్తినేని గంగారెడ్డి,మాజీ కో-ఆప్షన్ సభ్యులు ఎంఏ మోఘీద్,ఉపాధి హామీ ఎపివో దివ్య,టెక్నికల్ అసిస్టెంట్ సిహెచ్.విజయ్, ఐకెపి సీసీలు,పంచాయతీ కార్యదర్శి శేఖర్, ఉపాధ్యాయులు,అంగన్వాడీ టీచర్లు,ఆశా వర్కర్లు,గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఐదేళ్ల లోపు పిల్లలను అంగన్వాడీలో చేర్చాలి

**-సూపర్వైజర్ శోభారాణి**

**సూర్య మెట్‌పల్లి**



ఐదేళ్లలోపు పిల్లలను అంగన్వాడి కేంద్రంలకు పంపించాలని ప్రైవేటు పాఠశాలలకు దీటుగా అంగన్వాడి కేంద్రాల్లో పిల్లలకు విద్యను అందిస్తున్నామని అంగన్వాడి సూపర్వైజర్ శోభారాణి అన్నారు. సోమవారం అమ్మ మాట అంగన్వాడి బడిబాట కార్యక్రమంలో భాగంగా పట్టణంలో అంగన్వాడి టీచర్లు, ప్రభుత్వ పాఠశాల విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించి అంగన్వాడి పాఠశాల విద్యపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు మాధస్తూ పద్మ, సుమలత, నాజీమా, శ్రీదేవి, అనురాధ, సంగీత, అన్నపూర్ణ, గంగ లక్ష్మి, సునీత, రాజమణి తదితరులు పాల్గొన్నారు

## స్పోర్ట్ అథారిటీ చైర్మన్‌ను కలిసిన మహిపాల్ రెడ్డి

**సూర్య -కోరుట్ల**



తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్ అథారిటీ చైర్మన్ శివసేనా రెడ్డిని సోమవారం హైదరాబాద్ గచ్చిబౌలి లోని ఆఫీసు లో కోరుట్ల నియోజక వర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఏలేటి మహిపాల్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు.తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్ అథారిటీ చైర్మన్ శివసేనా రెడ్డి బాధ్యతలు స్వీకరించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లోబ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మహేందర్ రెడ్డి, టీపీసీసీ లీగల్ సెల్ రాష్ట్ర కన్వీనర్ షేర్ నర్సారెడ్డి ,కిసాన్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు శశిందర్ రెడ్డి ,మెట్ పల్లి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు సురేందర్ రెడ్డి, కిసాన్ కాంగ్రెస్ మెట్ పల్లి మండల అధ్యక్షులు తిరుపతి రెడ్డి ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తోట సంతోష్ రెడ్డి పాల్గొన్నారు.

## పచ్చదనం పరిశుభ్రత తోనే ప్రజలకు ఆరోగ్యం

**-మున్సిపల్ కమిషనర్ చిరంజీవి**

**సూర్య, రాయికల్**



పచ్చదనం పరిశుభ్రత తోనే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని రాయికల్ మున్సిపల్ కమిషనర్ బి చిరంజీవి,చైర్మన్ మోర హనుమాన్లు అన్నారు.వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా రాయికల్ పట్టణంలోని ఒకటో వార్డులో గల మండల క్లబ్ రోడ్డుకిరువైపులా మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా రోడ్డుకిరువైపులా మొక్కలను నాటి,ప్రజలకు మొక్కలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి వ్యక్తి ఒక మొక్కను నాటడంతో పాటు వాటిని సంరక్షించాలని,పరిసరాల పరిశుభ్రతను పాటించాలని ప్రజలకు వారు సూచించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ గండ్ర రమాదేవి,కౌన్సిలర్లు సాయికుమార్,శ్రీధర్ రెడ్డి, ఎలిగేటి దివ్య అనిల్,మ్యాకల అనురాధ,సింగిల్ విండో చైర్మన్ ఏనుగు మల్లారెడ్డి, మున్సిపల్ మేనేజర్ వెంకటి,మెప్మా సిఆర్పిలు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# 30 ఏళ్ళయినా తమ ప్రాంతానికి పేరు, గుర్తింపు, చిరునామా లేదు

**- ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన శ్రీ వెంకటేశ్వర కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ బాధ్యులు**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ నగరపాలక సంస్థ 8వ డివిజన్ అలుగునూర్ కు అనుబంధ ఉన్న తమ ప్రాంతానికి 30 ఏళ్లుగా ఏలాంటి అధికారిక పేరు, గుర్తింపు, చిరునామా లేకపోవడంతో ప్రజల ంతా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటూ , నష్ట పోతున్నారని ఇక్కడి ప్రాంతాన్ని అలుగు నూరు 2 గా గుర్తించి ఇక్కడి ఆరు కాలనీలు శ్రీ వెంకటేశ్వర కాలనీ, హుస్సేన్ నగర్, క్రిస్టియన్ కాలనీ, వినాయక నగర్, తమిళ కాలనీ, చేపల కాలనీలను అధికారికంగా గుర్తించడానికి చర్యలు చేపట్టాలని కోరుతూ సోమవారం జరిగిన ప్రజావాణిలో శ్రీ వెంకటేశ్వర కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు చిందం నరసయ్య, బొంతల కళ్యాణ్ చంద్ర ఫిర్యాదు చేశారు. ప్రజావాణిలో జిల్లా అధికారులు సమస్యను విన్నవించారు. అనంతరం, నగరపాలక సంస్థ కమిషనర్ మానకొండూరు శాసనసభ్యులు కవ్వంపల్లి సత్యనారాయణ ల కు సమస్యను పరిష్కరించాలని వినతిపత్రంసమర్పించారు. ఈ సందర్భంగా ఫిర్యాదు లో పేర్కొన్న అంశాలను కాలనీ బాధ్యులు చిందం నరసయ్య , బొంతల కళ్యాణ్ చంద్ర వివరించారు. ప్రధానంగా అల్గునూరుకు సుమారుగా మూడు కిలోమీటర్ల దూరంలో ఎల్ఎండి కాలనీ పక్కన, కరీంనగర్ హైదరాబాద్ రాజీవ్ రహదారి కి పక్కన దాదాపు 30 సంవత్సరాల క్రితం



అప్పటి అలుగునూర్ గ్రామపంచాయతీకి అనుబంధంగా ఆరు కాలనీలు ఏర్పడ్డాయనీ తెలిపారు. ఇక్కడి ప్రాంతం ఏర్పాటు జరిగిన సమయంలో ఆదర్శనగర్, కాకతీయ కాలనీ, లేబర్ కాలనీ లాంటి తాత్కాలిక పేర్లు పెట్టారే తప్ప అధికారికంగా ఇక్కడి ప్రాంత పేరును గుర్తింపును అమల్లోకి తీసుకురాలేదన్నారు. అలుగునూరు గ్రామపంచాయతీకి అనుబంధంగా హేబిటేషన్ విలేజ్ కింద ఇక్కడి ప్రాంతాన్ని గుర్తించకపోవడంతో గతంలో తమ ప్రాంతం గ్రామపంచాయతీ అయ్యే అవకాశాన్ని కోల్పోయిందని, దీంతో ప్రజలంతా నష్టపోవాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. దాదాపు 1500 పై చిలుకు జనాభా కలిగి ఆరు కాలనీలుగా ఏర్పడ్డ ఈ ప్రాంతాన్ని కలిపి లోగడ మానేరు నగర్ పేరుతో గుర్తించాలని తామంతా కోరితే అలుగునూరు గ్రామపంచాయతీ తీర్మానం చేసిన నేటికీ అ పేరు కూడా అమల్లోకి రాలేదన్నారు. లోగడ ఇక్కడ జరిగిన అభివృద్ధి కార్యక్రమాల్లో కాకతీయ కాలనీ , చేపల కాలనీ, అలుగునూరు పేరిట శిలాఫలకాలు ఏర్పాటు చేశారే తప్ప అధికారికంగా ఇక్కడి ప్రాంతాన్ని గుర్తింపు కోసం నేటికీ ఏలాంటి చర్యలు చేపట్టలేదన్నారు. దీంతో ఇక్కడి ప్రాంతం పేరులేని , గుర్తింపు చిరునావ ాలేని ఏరియాగా దాదాపు 30 ఏళ్లుగా అనేక ఇబ్బందులు ఎదుర్కొంటుందనీ, . ప్రధానంగా అలుగునూరు లో జరిగే వివిధ అభివృద్ధి కార్యక్రమాల్లో మా ప్రాంతానికి గుర్తింపు లేకుండా పోయిందన్నారు. అధికారికంగా ఇక్కడిప్రాంతానికి పేరు , గుర్తింపు, చిరునామా లేని కారణంగా ఇక్కడి ఆరు కాలనీలు అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్నాయన్నారు. 30 సంవత్సరాలుగా కనీస చిరునామా గుర్తింపు లేకుండా పోవడంతో ఇక్కడ నివసిస్తున్న ప్రజలు పలు విలువైన పత్రాలు, ఆధార్, ఓటర్ కార్డు విషయంలో అనేక ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితులు తలెత్తుతున్నాయన్నారు. కరీంనగర్ నగరపాలక సంస్థలో విలీనమైన గ్రామాల ఇంటి నెంబర్ల మార్పు ప్రక్రియ చేపడుతున్న దృశ్య అలుగునూర్ కు అనుబంధంగా ఉన్న ఇక్కడి ప్రాంతంలోని ఆరు కాలనీలను అలుగునూర్ 2 పరిధిలోకి తీసుకువచ్చి , ఇక్కడి కాలనీలను అధికారికంగా గుర్తించడానికి తగిన చర్యలు చేపట్టి ప్రజలందరికీ న్యాయం చేయాలని వారు ఈ సందర్భంగా కోరారు.

## నూతన కూరగాయల మార్కెట్ పెండింగ్ పనులు పూర్తి చేయాలి...

**- సిపిఎం పెద్దపల్లి ఏరియా కార్యదర్శి సీపెల్లి రవీందర్**

**సూర్య-పెద్దపల్లి టౌన్03:**

సీపీఎం పార్టీ పెద్దపల్లి ఏరియా కమిటీ ఆధ్వర్యంలో పెద్దపల్లి కూరగాయల మార్కెట్ ను వ్యవసాయ మార్కెట్ లో నిర్మిస్తున్న మార్కెట్ యాడును సకాలంలో పూర్తిచేసి మార్కెట్ ను తరలించాలని ప్రజావాణి లో జిల్లా అదనపు కలెక్టర్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీపీఎం పార్టీ పెద్దపల్లి ఏరియా కార్యదర్శి సీపెల్లి రవీందర్ మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లా మున్సిపల్ పరిధిలో ఉన్నటువంటి కూరగాయల మార్కెట్లో అనేక రకాల సమస్యలు ఉన్నాయని, ఎప్పుడు రద్దీగా ఉండడం వల్ల కొనుగోలు దారులకు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. అలాగే మార్కెట్ వచ్చి పోయే ప్రజలు కనీస వసతులైన టాయిలెట్స్ త్రాగు నీరు లేవు,అలాగే బైక్ పార్కింగ్ లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా కమిటీ నాయకులు ప్రశాంత్, సిద్దార్థ,సతీష్,నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమం...

**సూర్య-పెద్దపల్లి టౌన్**



పెద్దపల్లి సాగర్ రోడ్డు లోని అంగన్వాడి కేంద్రములో అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమం ప్రారంభించారు. 3ం, 4ం పిల్లల నమోదుకై సాగర్డ్ గల పిల్లల తల్లిదండ్రులతో కలిసి ర్యాలి నిర్వహించారు. పెద్దపల్లి ప్రాజెక్టు అధికారిణి కవిత మాట్లాడుతూ పిల్లలను ప్రతిరోజు అంగన్వాడికి పంపించాలని, వారి సంపూర్ణ అభివృద్ధి భవితకు పునాది వేయాని తల్లులను చైతన్య పరిచారు. ఈ కార్యక్రమలో పిల్లలకు సామూహిక అక్షరాభ్యాసం చేయించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్స్ ప్రేమలత , ఉమాదేవి అంగన్వాడీ టీచర్స్ రజిత, రమాదేవి, మెహర్ను స, స్వప్న, రేఖ ఎఎన్ఎంలు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

## ప్రభుత్వం కాంట్రాక్టు కార్మికులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి

**సూర్య , సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థలో పనిచేసే కాంట్రాక్టు కార్మికులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ కోల్ ఇండియా వేతనాలు లేదా జీవో.22 ను అమలు చేయాలని సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఐ.ఎఫ్.టి.యు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకుల వెంక న్న సోమవారం రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కి వినతి పత్రం అందచేశారు. దీనికి సానుకూలంగా స్పందించిన మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు త్వరలో జీవో నెం:22 అమలు చేయడానికి కృషి చేస్తామని తెలిపారు.

## డబుల్ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు

**సూర్య జూలపల్లి**



మండలంలోని కాచాపూర్ అంబేద్కర్ చౌరస్తా నుండి రూ. 12 కోట్ల రూపాయల నిధులతో చేపట్టిన డబుల్ రోడ్డు నిర్మాణ పనులకు పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ మండల ప్రజల చిరకాల స్వప్నం జూలపల్లి నుండి పెద్దపల్లి వరకు డబుల్ రోడ్డు నిర్మాణం పూర్తవుతుందన్నారు. కాచాపూరు నుండి నిట్టూరు వరకు రూ. 12 కోట్ల నిధులతో డబుల్ రోడ్డు నిర్మాణం కోసం శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించడం చాలా ఆనందంగా ఉందని అలాగే రానున్న 6 నెలల్లో రోడ్డు పనులు పూర్తి చేయడం జరుగుతుందని అన్నారు. కాచాపూర్, వడ్కాపూర్ నుండి జూలపల్లి వరకు అలాగే కాచాపూర్ నుండి తుర్కలమద్దికుంట రోడ్డు నిర్మాణం కోసం ఇబ్బందిగా ఉన్న చెట్లను తొలగిస్తున్నారని తెలిపారు. రానున్న రెండు నెలల్లో పూర్తి స్థాయిలో రైతు రుణమాఫీ చేసిన తదుపరి 6నెలల్లో డబుల్ రోడ్ల నిర్మాణలను కూడా పూర్తి చేస్తామన్నారు. రాబోయే రోజుల్లో కుమ్మరికుంట గ్రామస్తుల కోరిక మేరకు రెండో విడతలో కుమ్మరికుంట వరకు డబుల్ రోడ్డు నిర్మాణాన్ని తప్పకుండ పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. మండల కేంద్రంలోని హుసేన్ మియా వాగు వంతెన నిర్మాణం కోసం దాదాపు రూ. 6.50 కోట్ల రూపాయలతో రానున్న రోజుల్లో ప్రభుత్వం ఆమోదం తెలపడం జరుగుతుందని అలాగే ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీ అమలు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జూలపల్లి మాజీ జెడ్పీటీసీ బొద్దుల లక్ష్మణ్, ధూళికట్ట సింగిల్ విండో చైర్మన్ పుల్లూరి వేణుగోపాలరావు,స్థానిక తాజా మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## తహసిల్దార్ కు ముదిరాజ్ కులస్థుల వినతి

**సూర్య - సుల్తానాబాద్**



ముదిరాజ్ మహాసభ నాయకులు, ఎమ్మెల్సీ బండ ప్రకాష్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గుర్రాల మల్లేశంల పిలుపు మేరకు ముదిరాజ్ కులస్తులను బీసీ డీ నుండి బీసీ ఏ కు మార్చాలని కోరుతూ సుల్తానాబాద్ మండల ముదిరాజ్ మహాసభ నాయకులు సోమవారం తహసిల్దార్ మధుసూదన్ రెడ్డికి వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం ముదిరాజులకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన అభయ హస్తం హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం నాయకులు గరిగంటి కుమార్ బాబు, కుందేళ్ళ శ్రీనివాస్, వీరస్వామి, బోయిని రాయమల్లు, బోయిని వినోద్, చొప్పరి సదయ్య, రాజు పాల్గొన్నారు.

## అంగన్వాడి బడిబాట ర్యాలీ

**సూర్య , సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం లద్నాపూర్ గ్రామంలో సోమవారం అంగన్వాడి బడ బాట ర్యాలీ జరిగింది చిన్న పిల్లలను అంగ న్వాడీలో చేర్పించాలని నినాదాలు చేశారు అంగన్వాడి పాఠశాలలో పౌష్టికాహారం లభిస్తుందని తెలిపారు ఈ కార్యక్రమంలో అంగన్వాడీ-1 టీచర్ టీ. స్వప్న, సెక్రటరీ పోశం,ఏ ఎన్ ఎం సరళ, ఆశ, మహిళలు పాల్గొన్నారు.

## వన మహోత్సవం ఘనంగా నిర్వహించుకుందాం

**సూర్య , సెంటినరీ కాలనీ**



తెలంగాణ రాష్ట్రంలో వన మహోత్సవం ఘనంగా నిర్వహించుకుందామని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. రామగిరి మండలం రత్నాపూర్ గ్రామంలోని సబ్ స్టేషన్ ఆవరణలో మొక్కలను మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు నాటారు. ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని సూచించారు. ప్రకృతికి అందాలను చేకూర్చడంలోను, వ్యవసాయంలోను మొక్కలు ప్రధాన పాత్ర పోషిస్తాయని అన్నారు. మానవాళి మనుగడకు అవసరమైన సంపదలలో వృక్ష రక్షణ ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. మొక్కలను పెంచడమే కాదు వాటి పరిరక్షణ కూడా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీ కృష్ణ, పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ, డీపీవో ఆర్. ఆశా లత, మంథని రెవెన్యూ డివిజన్ అధికారి వి.హనుమా నాయక్, ఎంపిడివో బి.శైలజ రాణి, ఎంపివో మోతె సమ్మి రెడ్డి, కార్యదర్శి పెండ్లీ రమ్య, తదితరులు పాల్గొన్నారు.

## ముషం చంద్రయ్య కుటుంబాన్ని పరామర్శించిన పద్మశాలి కుల బాంధవులు

**సూర్య , సెంటినరీ కాలనీ**



కమాన్ పూర్ గ్రామంలోని ముషం చంద్రయ్య (సోడాల చంద్రయ్య ) ఇటీవల అనారోగ్యంతో మరణించారు. సదరు బాధిత కుటుంబ సభ్యులను పద్మశాలి కుల బాంధవులు పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అనంతరం 25 కిలోల బియ్యంతో పాటు ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి కుల బాంధవులు తాటికొండ శంకరయ్య, బత్తుల సమ్మయ్య, బంగారి గట్టయ్య, గడ్డం శ్రీనివాస్,కొలిపాక వెంకటేష్,కుషనా, చిప్ప రాజ్ కుమార్, బిల్లా కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## వారాహి నవరాత్రు లు ముగింపు

**సూర్య- కోరుట్ల**



వారాహి నవరాత్రులు చివరిరోజైనా సోమవారం వారాహి మాత నవరాత్రులు ముగింపు సందర్భంగా ఆలయ కమిటీ ,ఆలయ ప్రధాన అర్చకులు కార్తీక్ భరద్వాజ్ సమక్షంలో22 వార్డు బిజెపి మహిళా మోర్చ, వార్డు మహిళలు అమ్మవారికి ప్రత్యేక పూజలు, కుంకుమ అర్చన, గౌరమ్మ తల్లిని వారాహి మాత పార్వతి తల్లి గా కొలుచుకొని ధూప దీప నైవేద్యలు కుంకుమార్చనలు చేసి నైవేద్యాలు సమర్పించి అమ్మవారి చివరి రోజు అయిన నవరాత్రుల్లో భాగంగా పూజలు నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో స్థానిక 22 వార్డు ఆర్పి మర్రిపేల్లి మాధురి, బిజెపి మహిళా మోర్చా నాయకురాలు మడవేని స్వప్న, గాలి లత ,ముత్యా లత, సల్ల సుజాత ,చిలివేరి రాధా, పెద్ది రాధిక,మచ్చా లక్ష్మి,బండారి లక్ష్మి, గాలి విజయ, రాపెల్లి శాంత,చింతకింది లత ,గందె జయశ్రీ,వార్డు మహిళలు పాల్గొన్నారు .

## డెంగ్యూ పై అవగాహన అవసరం

**- మల్యాల మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మౌనిక**

**సూర్య మల్యాల**



డెంగ్యూ పై ప్రజలకు అవగాహన అవసరమని మల్యాల మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మౌనిక అన్నారు. సోమవారం మండలంలోని ముత్యంపేట గ్రామంలో ఇంటింటికి తిరిగి ఫీవర్ సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ జైపాల్ రెడ్డి మాట్లాడుతూ ఇంటి పరిసర ప్రాంతాలను ప్రజలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని నీటిని నిలువ ఉంచకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు. వర్షాకాల సమయంలో ఎవరికైనా జ్వరం వస్తే సమయం గడపకుండా ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చి టెస్టులు చేయించుకొని డాక్టర్ సలహాల మేరకు మందులు వాడాలని అన్నారుఏఎన్ఎం అహల్య ,ఆశలు పాల్గొన్నారు.

# కలికోట-సూరమ్మ ప్రాజెక్టును త్వరగతిన పూర్తి చేయాలి

## -ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

సూర్య రుద్రంగి



శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టులో భాగంగా నిర్మిస్తున్న కలికోట-సూరమ్మ ప్రాజెక్టును త్వరగతిన పూర్తి చేయాలని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. సోమవారం రుద్రంగిలోని కలికోట-సూరమ్మ ప్రాజెక్టును రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్, అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి 1731 కోట్లతో కలికోట సూరమ్మ ప్రాజెక్టును నిర్మించాలని సంకల్పించారన్నారు. కలికోట-సూరమ్మ ప్రాజెక్టు కుడి, ఎడమ కాలువల ద్వారా నియోజకవర్గంలో 43వేల ఎకరాలకు సాగు నీరు అందించే పనుల పురోగతిని పరిశీలించడం జరిగిందన్నారు. ప్రాజెక్టులో నష్టపోతున్న రైతులకు నష్టపరిహారం చెల్లించి కాలువలకు భూసేకరణ జరిపి వీలైనంత త్వరగా పనులను ప్రారంభిస్తామన్నారు. గతంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్, జీవన్ రెడ్డి, అడ్లూరి లక్షణలతో కలిసి ప్రాజెక్టు ఆవశ్యకతను తెలుసుకోవడం జరిగిందన్నారు. ఈ ప్రాంత ప్రజల పక్షాన రైతుల పక్షాన జిల్లా కలెక్టర్లు ముఖ్య మంత్రితో జరిగే సమావేశంలో నివేదిక అందిస్తారన్నారు. ప్రజల మధ్యలో ఉంటూ ప్రజా సంక్షేమం కోసం పాటుపడుతూ అన్ని వర్గాల ప్రజలకు ప్రజాపాలన అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ రాజేశ్వర్, ఈఈ సంత్ ప్రకాష్, తాసీల్దార్ శ్రీలత, మాజీ జడ్పీటీసీ గట్ల మీనయ్య, మాజీ సర్పంచ్ తర్రె ప్రభలత నాయకులు ఎర్రం గంగ నర్సయ్య, గడ్డం శ్రీనివాస్, తర్రె మనోహర్, సామ మోహన్ రెడ్డి, అభిలాష్, యాదయ్య, నర్సిరెడ్డి, లచ్చిరెడ్డి, గండి నారాయణ,పల్లి గంగాధర్లతో పాటు అధికారులు, గ్రామస్తులు, నాయకులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ ఆధ్వర్యంలో అమ్మమాట అంగన్వాడీ బాట

సూర్య రుద్రంగి



రుద్రంగి మండల కేంద్రంలో ఐసీడీఎస్ సూపర్వైజర్ మమత అధ్వర్యంలో అంగ న్వాడీ ఉపాధ్యాయులు అమ్మమాట అంగ న్వాడీ బాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసీడీఎస్ సూపర్వైజర్ మమత మాట్లాడుతూ ఎనిమిది సంవత్స రాల లోపు పిల్లల్లో ఎక్కువగా సమగ్రాభివృద్ధి జరుగుతుంది కాబట్టి ప్రాథమిక పాఠశాలకు ముందు పూర్వ పాథమిక విద్యను చిన్నారులకు అందిం చాలన్నారు. నూతన జాతీయ విద్యా విధానంలో పూర్వ ప్రాథమిక విద్యను చేర్చడం జరిగిందని, దీనిపై జిల్లాలోని అందరూ అంగన్వాడీ టీచర్లకు శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. అంగన్వాడీ కేంద్రాల్లో ఆటపాటలతో కూడిన విద్యా అందించడంతో పిల్లల్లో శారీరక అభివృద్ధితో పాటు మానసిక అభివృద్ధి పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ ఉపాధ్యాయులు మంజు ల, జ్యోతి,సరితకవిత,అనసూయలతో పాటుతల్లులు, చిన్నారులు పాల్గొన్నారు.

## గల్ఫ్ సంక్షేమ బడ్జెట్ కోసం మంత్రి ఉత్తం కుమార్ రెడ్డికి వినతి పత్రం అందజేత

సూర్య ముస్తాబాద్



గల్ఫ్ వలస కార్మికుల సంక్షేమం కోసం 500 కోట్లు కేటాయించాలని గల్ఫ్ జెఏసి బృందం సోమవారం హైదరా బాద్ లో మంత్రి ఎన్ ఉత్తమ్ కుమార్ రెడ్డికి వినతి పత్రాలు అందజేశారు.గల్ఫ్ తదితర దేశాలలోని వలస కార్మికుల సంక్షేమం కోసం గల్ఫ్ అండ్ వెల్ఫేర్ బోర్డ్ ఏర్పాటు చేయాలని సమగ్ర ప్రవాస భారతీయుల విధానం ఎన్నారై పాలసీ ప్రవేశ పెట్టాలని వారు కోరారు.గల్ఫ్ మృతుల కుటుంబాలను ఆదుకోవడానికి రూ 5లక్షల ఎక్సు గ్రెషియా గురించి జీఓ విడుదల చేయాలని, గల్ఫ్ తదితర దేశాలకు వెళ్లిన వారి గురించి సమగ్ర సర్వే చేయాలని,రేషన్ కార్డు నుండి ఓటర్ కార్డు నుండి గల్ఫ్ కార్మికుల పేర్లు తొలగించవద్దని కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర గల్ఫ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి నరేష్ రెడ్డి,గల్ఫ్ సంఘాల నాయకులు దోనికేని కృష్ణ,మంద బీమ్ రెడ్డి,గంగుల మురళీధర్ రెడ్డి,తోట దర్మెంథర్,పాల్గొన్నారు.

## పదవి విరమణ పొందిన హెూం గార్డు

సూర్య కరీంనగర్ టౌన్



కరీంనగర్‌లోని హెూంగార్డు విభాగంలో విధులు నిర్వహిస్తున్న మహేందర్ దాదాపు 30 సంవత్సరాలు పోలీస్ శాఖలో సేవలందించి సోమవారం నాడు పదవి విరమణ పొందారు. కరీంనగర్ అడిషనల్ డీసీపీ లక్ష్మి నారాయణ చేతుల మీదుగా పదవి విరమణ కార్యక్రమం నిర్వహించారు. పూలమాల వేసి, శాలువాతో సత్కరించి వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో రిజర్వు ఇన్స్పెక్టర్ (హెూంగార్డ్స్) మోడెం సురేష్,హెడ్ కానిస్టేబుల్ లచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ ఆధ్వర్యంలో అమ్మ మాట, బడిబాట కార్యక్రమం

సూర్య చందుర్తి



చందుర్తి మండలం మల్యాల గ్రామంలో ఐసిడిఎస్, అంగన్వాడి కేంద్రాల ఆధ్వ ర్యంలో అమ్మ మాట అంగన్వాడి బాట కార్య క్రమం నిర్వహించారు, ఈ సంద ర్భంగా ఐసిడిఎస్ సూపర్వైజర్ శంక రమ్మ మాట్లాడుతూ ప్రధానోపాధ్యాయులు అంగన్వాడి పాఠశాలకు కొత్త పాఠ్య ప్రణాళిక ద్వారా పిల్లలకు ఆట పాట కథ స్వేచ్ఛ ఆటల ద్వారా సులభతరం నుంచి కష్టతరం విద్య అంగన్వాడి కేంద్రంలో మూడు నుంచి ఐదు సంవత్సరాల వయసు గల పిల్లల్లో మేధో వికాస అభివృద్ధి నైతిక అభివృద్ధి సామాజిక అభివృద్ధి వికసించే విధంగా పిల్లల భవిష్యత్తు తీర్చిదిద్దే విధంగా బోధనా పద్ధతి రూపొందించడం జరిగిందన్నారు, ప్రైవేటు పాఠశాలకు దీటుగా అంగన్వాడీ కేంద్రంలో విద్య నేర్పించబడుతుందని, తల్లులకు ఇంటింటికి వెళ్లి గృహ సందర్శన ద్వారా వారికి అవగాహన కల్పించారు, అంగన్వాడి కేంద్రాల్లో కల్పిస్తున్న సేవలను గురించి తల్లులకు అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శరత్ చంద్ర పాఠశాల సిబ్బంది అంగన్వాడీ ఉపాధ్యాయులు మంజుల, జ్యోతి,సంధ్య, వివో అధ్యక్షురాలు మంజుల పాల్గొన్నారు, అలాగే చందుర్తి మండల కేంద్రం తోపాటు బండపల్లి అన్ని గ్రామాల్లో అమ్మ మాట బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు, ఇక్కడ అంగన్వాడి ఉపాధ్యాయులు భూ జ్యోతి, అనసూర్య, న్యాత పద్మ, బుర్ర రేణుక తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ కార్యకర్త కుటుంబానికి పరామర్శ

**-రూ.5000 వేలు ఆర్థిక సహాయం...**

**- జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు కొమిరిశెట్టి తిరుపతి..**

సూర్య గంభీరావుపేట



కార్యకర్తల్ని కంటికి రెప్పలా కాపాడుకుంటామని జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు కొమిరిశెట్టి తిరుపతి అన్నారు. గంభీరావుపేట మండలం గోరింటాల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త కంచర్ల తిరుపతి ఇటీవలే మృతి చెందాడు. మండల కాంగ్రెస్ అధ్యక్షుడు హమీద్ నాయకులతో కలిసి మృతుని కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. హమీద్ మాట్లాడుతూ రెండు దశాబ్దాల నుంచి కాంగ్రెస్ పార్టీకి పనిచేస్తూ పార్టీ సిద్ధాంతాలకు లోబడి పార్టీ అభ్యున్నతి కోసం కృషి చేసిన కంచర్ల తిరుపతి భౌతికంగా దూరమైన ఆయన ఆలోచనలు మా మదిలో ఎప్పుడూ ఉంటాయని కొనియాడారు. కొమిరిశెట్టి తిరుపతి మృతుని కుటుంబానికి రూ.5000 వేలు ఆర్థిక సహాయాన్ని అందించారు. భవిష్యత్తులో పిల్లల చదువు నిమిత్తం అన్ని రకాల సహాయ సహకారాలు అందించడం జరుగుతుందని భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం నేత పర్శ హన్మాండ్లు నాయకులు రఘువీరా ప్రసాద్ మంత్రి అంజయ్య మహమ్మద్ అమీర్ నాగరాజు అంజయ్య హౌస్ లతో పాటు పలుగు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ విద్యార్థి నాయకుల అరెస్ట్

సూర్య సిరిసిల్ల టౌన్



డీఎస్సీని వాయిదా వేస్తూ,గ్రూప్ 2,3 పోస్టుల సంఖ్య పెంచాలని సచివాలయం ముట్టడికి నిరుద్యోగులు పిలుపునివ్వడం జరిగింది.ఈ ముట్టడి కార్యక్రమానికి బిఆర్ఎస్ విద్యార్థి విభాగం సంపూర్ణ మద్దతు ఇవ్వడం జరిగింది.ఇందులో భాగంగానే రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో బిఆర్ఎస్ విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో చలో హైదరాబాద్ పేరిట సచివాలయ ముట్టడికి వెళ్తారని ముందస్తు సమాచారంతో పోలీసులు బిఆర్ఎస్ వి నాయకులను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు.ఈ సందర్భంగా రవి గౌడ్ మాట్లాడుతూ ముందస్తు అరెస్టులు చేయడం బాధాకరమని, నిరుద్యోగుల సమస్యలపైన పట్టించుకోవడం మానేసి అక్రమ అరెస్టులు చేయడం శోచనీయమని అన్నారు.ముఖ్యమంత్రి వెంటనే డీఎస్సీని వాయిదా వేస్తూ మెగా డీఎస్సీ నిర్వహించాలని,గ్రూప్-2-3 పోస్టులను,జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు.లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా బిఆర్ఎస్ విభాగం తరపున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని, నిరుద్యోగుల పక్షాన వెన్నంటే ఉంటామన్నారు. అరెస్ట్ అయిన వారిలో సబ్బని హరీష్,మట్టే శ్రీనివాస్,చోటు,రోహిత్,కోడం వెంకటేష్,కోడి సాయి, రోహిత్,జయచంద్ర,వినయ్ తదితరులు పాల్గొన్నా రు.

## సంక్షేమ వసతి గృహాలను సద్వినియోగం చేసుకోవాలి

**-ఎస్సీ, సంక్షేమ వసతి గృహ అధికారి రవీంద్రస్వామి**

సూర్య రుద్రంగి



ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలను పేద విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని రుద్రంగి ఎస్సీ, సంక్షేమ వసతి గృహ అధికారి రవీంద్రస్వామి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ఎస్సీ, సంక్షేమ వసతి గృహంలో విద్యార్థులకు ప్రభుత్వ అందించిన నోట్ బుక్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సంక్షేమ వసతి గృహ అధికారి రవీంద్రస్వామి మాట్లాడుతూ విద్యార్థులకు ప్రభుత్వ సంక్షేమ వసతి గృహంలో సకల సదుపాయాలు కల్పిస్తున్నమన్నారు. సంక్షేమ వసతి గృహంలో నాణ్యమైన భోజనం ప్రతి ఆదివారం చికెన్ బిర్యాని, పాలు, కోడిగుడ్లను అల్పాహారాన్ని అందిస్తున్నామన్నారు. వీటితో పాటు విద్యార్థులకు ఉచితంగా నోట్ బుక్కు, పాఠ్యపుస్తకాలు కూడా పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సంక్షేమ వసతి గృహ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## జౌళి శాఖ ఎదుట పవర్ లూమ్ కార్మికుల ధర్నా

సూర్య సిరిసిల్ల టౌన్

పవర్ లూమ్ పరిశ్రమలో పనులు ప్రారంభించి కార్మికులకు,ఆసాములకు ఉపాధి కల్పించాలని డిమాండ్ చేస్తూ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో జౌళి శాఖ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. సిరిసిల్ల వస్త్ర పరిశ్రమలో పనులు లేక కార్మికులు ఆత్మహత్య లకు పాల్పడుతున్నారని వెంటనే పరిశ్రమను ఆదుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం ముందుకు రావాలని డిమాండ్ చేస్తూ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో చేనేత జౌళి శాఖ ముందు ధర్నా చేపట్టారు.ఈ సందర్భంగా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పంతం రవి మాట్లాడుతూ సిరిసిల్లలోని పవర్లూమ్ పరిశ్రమ అనేక సమస్యల తో కొట్టుమిట్టాడుతుందని సమస్యలను పరిష్కారం చేయని యెడల సిరిసిల్ల పవర్ లూమ్ పరిశ్రమ పూర్తిగా మూతపడే ప్రమాదం ఉందని, ఫలితంగా పరిశ్రమపై ఆధారపడ్డ కార్మిక కుటుంబాలు,ఆసాములు ఉపాధి లేక పిల్లలను పోషించుకోలేని పరిస్థితుల్లో పిల్లలకు స్కూల్ ఫీజులు కట్టలేనీ ధైన్య స్థితిలో ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని సిరిసిల్ల పవర్ లూమ్ లోని సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కార్మికుల సమస్యలను అవగతం చేసుకొని వారికి ఉపాధి కల్పించాలని పంతం రవి కోరారు.విద్యుత్ సబ్సిడీ అమలు చేస్తూ సిరిసిల్లలో తయారవుతున్న గుడ్డను ప్రభుత్వమే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు.సమస్యలను వెంటనే పరిష్కరించాలని లేకుంటే అసెంబ్లీ ముట్టడి చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి రాములు, అధ్యక్షులు అజ్జ వేణు,చీరాల లక్ష్మన్,గాజుల లింగము,కొక్కుల రాజు,గాజుల సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ నియంత్రణకు చర్యలు..

## - అదనపు కలెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

జిల్లాలో మాదక ద్రవ్యాల వల్ల కలిగే నష్టాలపై విస్తృత ప్రచారం చేస్తూ, నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మాదక ద్రవ్యాల, డ్రగ్స్ నియంత్రణ కోసం చేపట్టిన చర్యలపై సంబంధిత అధికారులతో జిల్లా స్థాయి నార్కోటిక్ కంట్రోల్ సమావేశాన్ని నిర్వహించారు. జిల్లా నార్కోటిక్ కంట్రోల్ సమావేశంలో జిల్లాలో నమోదవుతున్న ఎన్.డి.పి.ఎస్ కేసులు, గంజాయి సాగు నివారణ చర్యలు, మాధక ద్రవ్యాల వాడకం నియంత్రణ చర్యలు, మాదక ద్రవ్యాల నివారణ కోసం శాఖల వారీగా చేపట్టాల్సిన కార్యక్రమాలు, డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే నష్టాల గురించి చేయాల్సిన విస్తృత ప్రచారం వంటి పలు అంశాలను సుదీర్ఘంగా చర్చించారు. అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మాదక ద్రవ్యాలు సరఫరా చేసే



వారిపై అత్యంత కఠినంగా వ్యవహరిస్తూ చర్యలు తీసుకోవాలని ఆదేశించడం జరిగిందని, యువత డ్రగ్స్ కు ఆకర్షితులైతే దేశ భవిష్యత్తు నాశనం అవుతుందని, దీనిని గుర్తించి డ్రగ్స్ వల్ల కలిగే విపరీత పరిణామాలపై అవగాహన వివరిస్తూనే సమాంతరంగా వాటి నియంత్రణకు వివిధ శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేయాలని, మాదక ద్రవ్యాల రవాణా, సాగు, వినియోగం నివారణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని అన్నారు. మాదక ద్రవ్యాలకు బానిసైన వారిని గుర్తించి అవసరమైన చికిత్స, కౌన్సిలింగ్ అందించే విధంగా చర్యలు తీసుకోవాలనీ వైద్యారోగ్య శాఖ అధికారులకు సూచించారు. అటవీ శాఖ అధికారులు వారి పరిధిలోని అటవీ భూములు పరిశీలించి గంజాయి సాగు కనిపిస్తే వెంటనే పోలీస్ అధికారులకు సమాచారం అందించాలని అన్నారు. జిల్లా లోని ఆసుపత్రులు, మెడికల్ షాపులలో స్టాక్ వివరాలను ప్రతి నెల తనిఖీ చేయాలని అదనపు కలెక్టర్ డ్రగ్ ఇన్స్పెక్టర్ కు సూచించారు. చెడు అలవాట్ల వల్ల ఆరోగ్యం దెబ్బ తింటుందని, ఆలోచనా విధానం, ఆలోచనా శక్తి నశిస్తాయని అన్నారు. భావితరాలు మాదక ద్రవ్యాల పట్ల ఆకర్షితులు కాకుండా వారికి సమాజంలో మంచి, చెడు తెలియ జేయాలని అదనపు కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి ఏసిపి జి. క్రిష్ణ, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె.ప్రమోద్ కుమార్, సంబంధిత అధికారులు, కలెక్టరేట్ పర్యవేక్షకులు ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.



# సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి/ఎలిగేడు**

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని,సీజనల్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని డాక్టర్ నిస్సి క్రిస్టినా అన్నారు.ఎలిగేడు మండలంలోని ర్యాకల్ దేవ్ పల్లి గ్రామాలలో డాక్టర్ నిస్సి క్రిస్టినా ఆధ్వర్యంలో సోమవారం శానిటేషన్ పనులను ధూళికట్ట గ్రామంలో మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేసి 50 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్షాకాలం దృష్యా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా దోమలను నివారించవచ్చని,దీని ద్వారా ఆరోగ్యం సాధ్య పడుతుందన్నారు.పరిసరాల శుభ్రత వలన డెంగ్యూ వంటి ప్రాణాంతక వ్యాధులు రాకుండా ఉంటాయని అన్నారు.గ్రామాల్లోని ప్రతీ వీధిలో సానిటేషన్ పనులను సక్రమంగా నిర్వహించాలని, డ్రైనేజ్ లో చెత్త నిల్వలేకుండా చూడాలన్నారు.నీరు నిల్వ ఉన్నచోట ఆయిల్ బాల్స్ వేసి మురికి కాలువలు తీసిన వెంటనే బ్లీచింగ్ పౌడర్ చల్లాలని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ స్పెషల్ ఆఫీసర్స్, పంచాయతీ సెక్రటరీలు, వైద్య సిబ్బంది, సూపర్వైజర్స్, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్స్, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# కలెక్టరేట్ ఎదుట పెన్షనర్ ల నిరసన

**సూర్య సిరిసిల్ల టౌన్**

దీర్ఘకాలంగా పెండింగ్ లో ఉన్న పెన్షనర్ ల సమస్యలు,398 రూపాయల వేతనంతో పని చేసిన ఉపాధ్యాయులకు నోషనల్ ఇంక్రిమెంట్లు మంజూరు చేయాలని కోరుతూ తెలంగాణ పెన్షనర్ ల జేఏసీ పిలుపుమేరకు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల కలెక్టర్ కార్యాలయాల ముందు జరుగు తున్న నిరసన కార్యక్రమంలో భాగంగా ఈరోజు రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు జిల్లా పెన్షనర్ ల జేఏసీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు.ప్రధానంగా పెండింగ్ లో ఉన్న పెన్షనర్ ల సమస్యలను పరిష్కరించాల ని,398 రూపాయల వేతనంతో పని చేసిన స్పెషల్ టీచర్లకు పనిచేసిన కాలానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఇచ్చిన విధంగా రెండు నోషనల్ ఇంక్రిమెంట్లు మంజూరు చేస్తూ పెన్షన్ బెనిఫిట్ లు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా పెన్షనర్ జేఏసీ నాయకులు రాజేశ్వరరావు మాట్లాడుతూ బకాయి ఉన్న నాలుగు డీఏలను తక్షణమే మంజూరు చేయాలని,ఉచిత నగదు రహిత వైద్యం అన్ని కార్పొరేట్ ఆస్పత్రులలో అందించాలని,పెన్షనర్ల సమస్యలను పరిష్కరించ డానికి రాష్ట్ర స్థాయిలో డైరెక్టరేట్ ప్రత్యేక సెల్ ను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో వి.మధుకర్ రావు,రాజన్న సిరిసిల్ల జిల్లా పెన్షనర్స్ సంఘ%శీ% అధ్యక్షులు పంజాల వెంకటేశ్వర్లు,ప్రధాన కార్యదర్శి ఏ.రాజేశ్వర రావు, పి.రాజేశ్వరరావు,ఎస్. రాజేశ్వరరావు,సిహెచ్. జనార్ధన్, ఎండి రియాజుద్దీన్,కే.రమేష్, ఎస్.భూమ్ రావు,వెంకట రమణారెడ్డి, బి.దేవ రాజం,రాధా కిషన్,రామచంద్రం,అంజయ్య,హనుమంత రెడ్డి, రాజన్న, ఆనంద రెడ్డి,ఎస్.విశ్వజ్ఞాచారి,శంకర్ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# డబుల్ బెడ్ రూమ్ సమస్యలను పరిష్కరించాలి

**సూర్య సిరిసిల్ల టౌన్**



సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని పెద్దూరు డబుల్ బెడ్ రూమ్ కాలనీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని స్థానికులు జిల్లా కలెక్టరేట్ కు తరలివచ్చారు.ప్రతి సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణి నిర్వహిస్తుండగా ఈరోజు జరిగిన ప్రజావాణి కి విశేష స్పందన వచ్చింది. ముఖ్యంగా పెద్దూరు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల ప్రజలు భారీగా తరలివచ్చి తమ సమస్యల ను పరిష్కరించాలని కలెక్టర్ ను కోరారు.మౌలిక వసతులు లేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటు న్నామని,నీటి సౌకర్యం,స్ట్రీట్ లైట్లు లేక రాత్రి వేళల్లో విషపూరిత జంతువులు వస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.రేషన్ షాప్ లేక అనేక ఇబ్బంది పడుతున్నామని,డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల వద్దకు వెళ్లాలంటే బస్సు సౌకర్యం లేదని తెలిపారు.రేషన్ డీలర్ ను ఏర్పాటు చేయాలని వారు కలెక్టర్ కు మొర పెట్టుకున్నారు.



# డ్రగ్స్ మహమ్మారిని తరిమికొట్టాలి..

## - అధికారులు ఉక్కుపాదం మోపాలి.

## - స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్

## - జిల్లాస్థాయి అధికారులతో నార్కో కోఆర్డినేషన్ కమిటీ మీటింగ్

**24 సూర్య కరీంనగర్ ప్రతినిధి**

సమాజం నుంచి డ్రగ్స్ అనే మహమ్మారిని పూర్తిగా తరిమికొట్టాలని, ఇందుకు అందరం కలిసి కృషి చేద్దామని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ పేర్కొన్నారు. సోమవారం సాయంత్రం కరీంనగర్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో డ్రగ్స్ నియంత్రణ కోసం తీసుకోవాల్సిన చర్యలపై జిల్లాస్థాయి అధికారులతో నార్కో కోఆర్డినేషన్ కమిటీ మీటింగ్ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్కూల్లు, కాలేజీల్లో డ్రగ్స్ నియంత్రణపై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించాలని సూచించారు. విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించాలని పేర్కొన్నారు. ఎవరైనా డ్రగ్స్ వాడినా, విక్రయించినా అధికారులు ఉక్కు పాదం మోపాలని ఆదేశించారు. జిల్లాలో ఎక్కడా గంజాయి సాగు చేపట్టకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలోనీ విద్యాసంస్థల్లో విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు కాన్సియస్నెస్ క్లబ్బులు ఏర్పాటు చేస్తున్నామని పేర్కొన్నారు. పోలీసులు గ్రామాల్లో విస్తృతంగా పెట్రోల్ నిర్వహించాలని సూచించారు. యువత వ్యసనాల బారిన పడకుండా సమిష్టిగా కృషి చేద్దామని పేర్కొన్నారు. సమస్యను మొగ్గలోనే తుంచి వేస్తే దానికి పరిష్కారం ఉంటుందని, పెద్దదైన తర్వాత ఇబ్బందులు వస్తాయని తెలిపారు. యువత లక్ష్యసాధనకు కటోరంగా శ్రమించాలని తల్లిదండ్రులు నమ్మకాన్ని వమ్ము చేయవద్దని సూచించారు. వివిధ అంశాలపై అధికారులతో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ చర్చించారు. ఈ సమావేశంలో డిఆర్ఓ పవన్ కుమార్, కరీంనగర్ హుజురాబాద్ ఆర్డీవోలు కే మహేశ్వర్, రమేష్ బాబు, అడిషనల్ డీసీపీ లక్ష్మీనారాయణ, ఎక్సైజ్ సూపరిండెంట్ శ్రీనివాసరావు, జిల్లా వైద్యాధికారి సుజాత, జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాస్, జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, తదితరులు పాల్గొన్నారు.

# అమ్మ మాట- బడి బాట కార్యక్రమం

**సూర్య కరీంనగర్ టౌన్**

అమ్మ మాట-అంగన్వాడి బాట ఐసిడిఎస్ కరీంనగర్ అర్బన్, సవరన్ వీధి సెక్టార్లో బుట్టిరాజారాం కాలనీ సెక్టార్ పరిదిలో అమ్మ మాట- బడి బాట కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమనికి కార్పొరేటర్ గంటా కళ్యాణి శ్రీనివాస్ హాజరై 30 నేలల నుండి 60 నేలల పిల్లల వరకు అంగన్ వాడీ సెంటర్ కి పంపాలని చెప్పటం జరిగినది .ఈ కార్యక్రమం ద్వారా తల్లులతో కలిసి అంగన్వాడీ బడిబాట ర్యాలి నిర్వహించడం జరిగినది.ఈ కార్యక్రమనికి సిపిడిఓ ఉమారాణి ,సూపర్వైజర్ రాజమణి, ఏఎన్ఎం చిత్ర , అంగన్వాడీ టీచర్ లు శ్రీలత, సుస్మిత, మంగ, సంధ్య, నిర్మల, ఆశా వర్కర్ రామ, సహాయకురాలు భారతి, తల్లులు,పిల్లలు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగినది.

# ప్రపంచ యువ నైపుణ్య దినోత్సవ వేడుకలు

**సూర్య జగిత్యాల**



జగిత్యాల పట్టణంలోని రామకృష్ణ డిగ్రీ అండ్ పీజీ కళాశాల సెమినార్ హాల్ లో సోమవారం వరల్డ్ యూత్ స్కిల్స్ డే సందర్భంగా దేశ్ పాండే ఫౌండేషన్, కళాశాల వారు సంయు క్తంగా నైపుణ్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. వేడుకలలో భాగంగా విద్యార్థులను ఉద్దేశించి కళాశాల రెస్పాండెంట్ యాద రామకృష్ణ మాట్లాడుతూ నైపుణ్యమే యువత భవిత అని,నైపుణ్యాలను కలిగి ఉన్న వ్యక్తులే భవిష్యత్తులో అవకాశాలను అందిపుచ్చుకుంటారన్నారు. నైపుణ్యాభివృద్ధికి ప్రతి విద్యార్థి సాధన చేయాలని తెలిపారు. దేశ్ పాండే ఫౌండేషన్ ప్రతినిధులు శేఖర్, కళాశాల ప్రిన్సిపాల్ కొక్కుల రాజేందర్. వెంకట రమేష్. ప్లేస్మెంట్ ఆఫీసర్ మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడ ధార్మిక క్షేత్రాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయడమే లక్ష్యం

## - ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

## - రూ. 14 కోట్లతో నీటి సరఫరా పథకానికి శంకుస్థాపన

**సూర్య వేములవాడ**

వేములవాడ పట్టణ జనాభాకు అనుగుణంగా వసతులు కల్పిస్తామని ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. అమృత్ 2.0 లో భాగంగా వేములవాడ మున్సిపల్ పరిధిలోని 15 వ వార్డులోని బాలానగర్లో రూ. 14 కోట్ల నిధులతో నీటి సరఫరా పథకానికి ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, మున్సిపల్ ఛైర్పర్సన్ మాధవి తో కలిసి సోమవారం శంకుస్థాపన చేశారు. 8 లక్షల లీటర్ల సామర్థ్యం గల వాటర్ నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. అనంతరం ప్రభుత్వ విప్ మాట్లాడారు. వేములవాడ పట్టణంలో ప్రజలకు త్రాగు నీటి వసతి కల్పించేందుకు ఎన్ని నిధులైనా ఇవ్వడానికి సిద్ధమని ప్రకటించారు. నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని ప్రకటించారు. సాగు,త్రాగు నీరు,విద్య, వైద్యం అందించడం ప్రభుత్వ బాధ్యతని స్పష్టం చేశారు. శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్ట్ ద్వారా 2005 లో అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి 1731 కోట్ల తో ప్రాజెక్టు కు శంకుస్థాపన చేశారని గుర్తు చేశారు. ఈ ప్రాంత సమస్యలు పై రేపు సీఎం రేవంత్ రెడ్డి తో జరుగుతున్న మీటింగ్ లో ముంపు గ్రామాల, నేతన్నల సమస్యలు తదితరులు అంశాలపై కలెక్టర్ నివేదిక సమర్పిస్తారని విప్ తెలిపారు. ఇక్కడ ఆర్డీవో రాజేశ్వర్, మున్సిపల్ కమిషనర్ అన్వేష్, తహసీల్దార్ మహేష్, మున్సిపల్ వైస్ ఛైర్మెన్ బింగి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

